
PRGI REG No: TGTEL/26/A0382

ప్రగతి పథంలో

# నాదేశం


ప్రతి పదం - ప్రజా పక్షం




అమరావతి | సంపుటి : 01 | సంచిక : 64 | మంగళవారం | 31-03-2026 | పేజీలు : 8 | వెల : 4/- | www.naadesam.com

## పేదల సొంతింటి కల సాకారం

- సంక్షేమం - అభివృద్ధి కలయికే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఏపీలో 2.5 లక్షల టిడ్కో ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు
- నాయుడుపేట వేదికగా సీఎం చంద్రబాబు శంఖారావం
- నాయుడుపేటలో పండుగ వాతావరణం




తిరుపతి జిల్లా నాయుడుపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడ్కో ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించారు. మంత్రులు పి.నారాయణ, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం ఈ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. జి+3 విధానంలో, పూర్తి నాణ్యతతో నిర్మించిన ఈ ఇళ్లను చూసి లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గత 21 నెలల్లో రెండు విడతలుగా మొత్తం 5.5 లక్షల ఇళ్లను పేదలకు అందించినట్లు సీఎం ఈ సందర్భంగా గర్వంగా ప్రకటించారు.

**గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు**

“2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిళ్లు ఉండాలన్నదే మా సంకల్పం“ అని సీఎం స్పష్టం చేశారు. ఈ దిశగా ఇంకా 17 లక్షల పైచిలుకు ఇళ్లు నిర్మించాల్సి ఉందని, జూన్ నాటికి 2 లక్షలు, సెప్టెంబర్

మిగతా 2లో



## టిడ్కో ఇళ్ల పంపిణీ క్రెడిట్ చోరీ

### కూటమి సర్కారుపై వైసీపీ విమర్శలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదలకు ఇళ్ల పంపిణీ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో కొత్త డ్రామాకు తెరలేపారని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మేరుగు నాగార్జున మండిపడ్డారు. నాయుడుపేట సభలో చంద్రబాబు చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన ఇళ్లకు కేవలం రంగులు వేసి, ఇప్పుడు తామే కట్టించామని చెప్పుకోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ప్రజలు చంద్రబాబు మాటలను నమ్మే స్థితిలో లేరని, ఆయన పాలనను చూసి జనం ఈసడించుకుంటున్నారని నెల్లూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన స్పష్టం చేశారు.

**వైయస్సార్‌సీపీ హయాంలో గృహ నిర్మాణ విప్లవం**

గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కోసం జగన్ కృషి చేశారన్నారు కాకాణి. రాష్ట్రవ్యాప్తంగా 31.19 లక్షల ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడమే కాకుండా, 21.75 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. అందులో ఇప్పటికే

మిగతా 2లో

## ఇరాన్‌ను చుట్టేస్తున్న అమెరికా బలగాలు

- పశ్చిమాసియాలో మారుతున్న సీన్
- 57 వేలకు చేరిన ట్రంప్ సేనలు
- 2003 తర్వాత ఇదే పెద్ద మోహరింపు



పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్ధం వైపు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఇరాన్‌ను కట్టడి చేసే వ్యూహంలో భాగంగా అమెరికా తన సైనిక బలగాలను భారీగా మోహరిస్తోంది. గత వారం రోజుల్లోనే సుమారు 5,000 మంది అదనపు సైనికులు ఈ ప్రాంతానికి చేరుకోవడంతో, ప్రస్తుతం అక్కడ ఉన్న అమెరికా దళాల సంఖ్య 57 వేల మార్క్ దాటింది. 2003 ఇరాక్ యుద్ధం తర్వాత పశ్చిమాసియాలో అమెరికా చేపట్టిన అతిపెద్ద సైనిక మోహరింపు ఇదే కావడం గమనార్హం. పెంటగాన్ వర్గాల సమాచారం ప్రకారం, మరో 10,000 మంది పదాతి దళాలను తరలించేందుకు రంగం సిద్ధమైంది.

**ఖార్గ్ ద్వీపంపై గురి?**

అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం ఇరాన్‌పై పదాతి దళాలతో దాడి చేసే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌కు చెందిన కీలకమైన చమురు నిల్వ కేంద్రం ‘ఖార్గ్ ఐలాండ్‘ను స్వాధీనం చేసుకోవడం లేదా ఇరాన్ వద్ద ఉన్నట్లు భావిస్తున్న 400 కిలోల సుసంపన్న యూరేనియాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ మోహరింపు సాగుతోంది. 2025లో ఫోర్డో అణు కేంద్రంపై బాంబు దాడి జరిగినప్పటి నుండి ఈ యూరేనియం ఆచూకీ లేదని అమెరికా అనుమానిస్తోంది. మరోవైపు, ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మ్యూజ్

మిగతా 2లో



## ఆత్మగౌరవానికి మించి..

### ధిక్కారమే ఇరాన్ బలమా? కీలక దశకు చేరుకుంటున్న యుద్ధం!

ప్రపంచ రాజకీయ యవనికపై ప్రస్తుతం అలుముకున్న మేఘాలు కేవలం యుద్ధానికో, ఆధిపత్యానికో సంబంధించినవి కావు. అవి ఒక సిద్ధాంతానికి, ఒక వ్యవస్థకు, ఒక కనిపించని నెట్‌వర్క్‌కు మధ్య జరుగుతున్న మహా సంగ్రామం. పశ్చిమాసియాలో, ముఖ్యంగా ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ దేశాల మధ్య సాగుతున్న ఈ పరిణామాలు అర్థం చేసుకోవడానికి సాధారణ యుద్ధ తంత్రాలు సరిపోవు. ఇక్కడ యుద్ధం సరిహద్దుల్లోనే కాదు, నమ్మకాల్లో, సాంకేతికతలో కనిపించని వ్యూహాల్లో జరుగుతోంది.

**అదృశ్య నాయకత్వం – అంతం లేని యుద్ధం: పశ్చిమాసియా వ్యూహరచన**

ప్రపంచ రాజకీయాల్లో కొన్నిసార్లు తార్కికతకు అందని సంఘటనలు జరుగుతుంటాయి. ఒక చిన్న దేశం, ప్రపంచ అగ్రరాజ్యాన్ని ఎలా సవాల్ చేయగలుగుతుంది? ఒక దేశపు అత్యున్నత నాయకుడు మరణించినా లేదా అదృశ్యమైనా ఆ దేశపు యుద్ధ కాంక్ష ఎందుకు తగ్గదు? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాలి అంటే మనం ఇరాన్ అనే దేశాన్ని కేవలం ఒక భూభాగంగా కాకుండా, ఒక “సిస్టమ్“గా చూడాలి.

**ఒక సిద్ధాంతం.. ఒక వ్యవస్థ**

ఇరాన్ రాజకీయ ముఖచిత్రం మిగిలిన ప్రపంచ దేశాల కంటే భిన్నమైంది. 1979 విప్లవం తర్వాత రూహొల్లా

మిగతా 2లో



### మత్స్యకారుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం

**తీర ప్రాంత నిఘాకు ప్రత్యేక బోట్లు: సీఎం**

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతంలోని మత్స్య సంపదపై కేవలం స్థానిక జాలర్లకే సర్వహక్కులు

మిగతా 2లో

### అమరావతిపై వైసీపీ వైఖరి ఏంటి?

**హోంమంత్రి అనిత సూటి ప్రశ్న**



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోవడానికి ఆ పార్టీ నేతల స్వార్థమే కారణమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు

మిగతా 2లో



2లో

### డైవర్షన్‌లో భాగమే అమరావతి తీర్మానం

**సర్కారు తీరుపై వైసీపీ నేతల ధ్వజం**

### సర్కారుకు విజయసాయిరెడ్డి సూటి ప్రశ్నలు

**అమరావతి రైతుల హామీల అమలుకు డిమాండ్**



2లో



2లో

### ట్రంప్‌కు మొజ్తబా షాక్

- చచ్చాడో బతికాడోనన్న నోటికి తాళం
- కొత్త సందేశంతో ఎంట్రీ ఇచ్చిన ఇరాన్ పాలకుడు
- అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేక పోరుకు పిలుపు

### విశాఖలో ఘోరం

**ప్రియురాలిని చంపి, ముక్కలు చేసి ఫ్రిజ్‌లో ఉంచిన ఉన్మాది**



7లో



7లో

### ఏపీలో పూర్తిగా అంతమైన నక్సలిజం

**స్పష్టం చేసిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**

### బంగారం ధరల పతనం

**గోల్డ్ సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్ కాదా?**




7లో



### స్టాక్ మార్కెట్ విలవిల

- 2 రోజుల్లో ₹18 లక్షల కోట్ల సంపద ఆవిరి!
- ఒక్కరోజే 1,600 పాయింట్లు పతనం
- యుద్ధ మేఘాల మధ్య కరుగుతున్న ఇన్వెస్టర్ల సంపద
- 14 ఏళ్ల కనిష్టానికి రూపాయి
- రెండు రోజుల్లో లక్షల కోట్లు హారతి

7లో

# పేదల సొంతింటి కల సాకారం





నాటికి మరో 1.60 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 'జల్ జీవన్ మిషన్'ను కేంద్రంతో మాట్లాడి 2028 వరకు పొడిగించామని, తద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామని వెల్లడించారు.

**సంక్షేమ పథకాలపై వరాల జల్లు**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సీఎం వివరించారు. దీపం 2.0 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలవుతోందన్నారు. భవిష్యత్తులో ఇంటింటికీ పైపుల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తమన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకుంటే కరెంట్ బిల్లుల భారం తప్పుతుందని, పంపుసెట్లకు కూడా దీనిని వర్తింపజేస్తామని పిలుపునిచ్చారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు, దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 63 లక్షల మందికి పెన్షన్లు అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు.

**మహిళా సాధికారత – రాజకీయ ప్రాతినిధ్యం**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వచ్చే ఏడాది నాటికి 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ప్రకటించారు. 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, సామాజిక సేవకు ముందుకు వచ్చే మహిళలకు ఎన్డీఏ కూటమి ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని పేర్కొన్నారు.

**గత పాలనపై విమర్శలు – వ్యవస్థల ప్రక్షాళన**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం గంజాయి, డ్రగ్స్ కు కేంద్రంగా మారిందని, ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, అమరావతికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేశామని చెప్పారు. ఒకటో తేదీనే జీతాలు వచ్చేలా వ్యవస్థను గాడిలో పెట్టామని, పౌర సేవల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై, ముఖ్యంగా రిజిస్ట్రేషన్ విభాగంలో అవినీతిపై ఏప్రిల్ నుండి ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు.

“ప్రతిపక్ష హోదా ఇచ్చేది ప్రజలే కానీ నేను కాదు“ అంటూ వైసిపి నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన తీరును గుర్తు చేస్తూ, సోషల్ మీడియాలో ఆడబిడ్డలను కించపరిచే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. “సంపద సృష్టించడం – పేదలకు పంచడం“ అనే సూత్రంతో ముందుకు సాగుతున్నామని, సంక్షేమం– అభివృద్ధిని సమతూకంగా పాటిస్తూ ఏపీని మళ్లీ అగ్రపథంలో నిలుపుతామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాయుడుపేట ప్రజలు చూపించిన అచంచలమైన విశ్వాసానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**లబ్ధిదారుల ఇంట 'చంద్రన్న' క్రాంతి**

నాయుడుపేటలో రాష్ట్రవ్యాప్త 2.5 లక్షల టిడ్కో ఇళ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లలో జరిగిన వేడుకల్లో నేరుగా పాల్గొని వారిలో ఉత్సాహం నింపారు.

ముక్కర అంబికా అనే లబ్ధిదారు నివాసంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో సీఎం పాల్గొని శుభాకాంక్షలు తెలుపగా, మరో లబ్ధిదారు షేక్ నూరి గృహంలో వారి సంప్రదాయం ప్రకారం జరిగిన ప్రార్థనల్లో పాలుపంచుకున్నారు. రెండు కుటుంబాల సభ్యులకు నూతన వస్త్రాలు బహుకరించి, టిడ్కో గృహ స్వాధీన పత్రాలను స్వయంగా అందజేశారు. ప్రభుత్వం కల్పించిన సొంతింటి కలతో పాటు, సాక్షాత్తూ ముఖ్యమంత్రే తమ గృహప్రవేశానికి రావడంతో లబ్ధిదారులు ఆనందపారవశ్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పార్థసారధి, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే విజయశ్రీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి మించి..



ఖొమేనీ నిర్మించిన ఈ వ్యవస్థ, కేవలం ఒక వ్యక్తి అధికారం మీద ఆధారపడి లేదు. ఇది 'విలాయత్–ఎ–ఫఖీహ్' అనే ఇస్లామిక్ సిద్ధాంతం మీద నడుస్తుంది. ఇక్కడ సుప్రీం లీడర్... అత్యున్నత నాయకుడు, సర్వాధికారి అయినప్పటికీ, ఆ పదవి ఒక వ్యవస్థలో భాగం మాత్రమే. అయతుల్లా అలీ ఖమేనీ ఈ వ్యవస్థను దశాబ్దాలుగా మరింత పటిష్టం చేశారు. ఇటీవలి కాలంలో అయతుల్లా అలీ ఖమేనీ మరణించారని లేదా ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ అదృశ్యమయ్యారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి వారు చేస్తున్న వ్యాఖ్యలు ఇరాన్ విషయంలో పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. ఎందుకంటే, ఇరాన్ ఒక “ప్లగ్ అండ్ ప్లే“ మోడల్ వంటిది. ఒక నాయకుడు వెళ్తే, ఆ స్థానంలోకి మరో నాయకుడు వచ్చేలా అక్కడ 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' వంటి శక్తివంతమైన సంస్థలు సిద్ధంగా ఉంటాయి. అందుకే అమెరికా లేదా ఇజ్రాయెల్ భావించినట్టు “నాయకుడిని తీసేస్తే వ్యవస్థ కూలిపోతుంది“ అనే లాజిక్ ఇక్కడ పని చేయదు.

**ఐఆర్జీసీ: ఇరాన్ అసలు బలం**

ఇరాన్ యుద్ధాన్ని కేవలం తన రెగ్యులర్ సైన్యంతో నడపదు. 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్' అనేది ఇరాన్ వెన్నెముక. ఇది కేవలం ఒక సైనిక విభాగం కాదు; ఇది ఒక ఆర్థిక సామ్రాజ్యం, ఒక ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, ఒక విదేశీ వ్యవహారాల సంస్థ. ఇరాన్‌లోని ప్రధాన పరిశ్రమలు, చమురు క్షేత్రాలుస, నిర్మాణ సంస్థలు వీరి నియంత్రణలోనే ఉంటాయి. ముఖ్యంగా ఐఆర్జీసీ కింద పనిచేసే 'కుద్స్ ఫోర్స్' ప్రపంచవ్యాప్తంగా తన మిత్ర బలగాలను (ప్రాక్సీలు) తయారు చేసుకుంది. లెబనాన్‌లోని హెజ్బొల్లా, యెమెన్‌లోని హౌతీలు, గాజాలోని హమాస్, . ఇలా ఒక నెట్‌వర్క్‌ను ఇరాన్ సృష్టించింది.

దీనివల్ల ఇరాన్ నేరుగా యుద్ధ రంగంలోకి దిగాల్సిన అవసరం లేదు. అమెరికా లేదా ఇజ్రాయెల్ ఇరాన్‌ను తాకాలి అంటే, ముందుగా ఈ అజేయమైన నెట్‌వర్క్‌ను దాటుకుని రావాలి. ఇదే ఇరాన్ అనుసరిస్తున్న అసమాన యుద్ధతంత్రం.

**వ్యూహాత్మక దాడులు వర్సెస్ ప్రాక్సీ యుద్ధం**

అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలు సాధారణంగా “స్ట్రాటజిక్ వార్“ను నమ్ముతాయి. అంటే అత్యాధునిక క్షిపణులు, డ్రోన్ దాడులు, ఆర్థిక ఆంక్షలు, సైబర్ దాడుల ద్వారా శత్రువును బలహీనపరచడం. కానీ ఇరాన్ ఎదురుదాడి పద్ధతి వేరు. అది “నైపుణ్యం కలిగిన నిశ్శబ్దం“ పాటిస్తుంది. శత్రువుకు ఎక్కడ దెబ్బ తగిలితే ఎక్కువ నొప్పి కలుగుతుందో ఇరాన్‌కు బాగా తెలుసు. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైన 'హర్మూజ్ జలసంధి'ని మూసివేస్తామని బెదిరించడం లేదా ఖార్గ్ ద్వీపం వంటి చమురు కేంద్రాల ద్వారా ప్రపంచ మార్కెట్‌ను శాసించడం ఇరాన్ వ్యూహం. డొనాల్డ్ ట్రంప్ ఇటీవల “ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం“ అని చేసిన ప్రకటన వెనుక ఉన్న ఉద్దేశం ఇరాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే. కానీ 90 శాతం ఎగుమతులు జరిగే ఆ ప్రాంతాన్ని తాకితే, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా చేటు చేస్తుంది. ఇక్కడ యుద్ధం కేవలం తుపాకులతో జరగడం లేదు, లీటరు పెట్రోలు ధరతో జరుగుతోంది.

**అణు అంశం: పెద్ద మిస్టరీ**

ఈ కథలో అత్యంత కీలకమైన మలుపు 'యురేనియం'. ఇరాన్ తమ అణు కార్యక్రమం కేవలం విద్యుత్, వైద్య అవసరాల కోసమే అని చెబుతుంటే, అది అణు బాంబు తయారీ కోసమేనని అమెరికా ఆరోపిస్తుంది. నిజానికి ఇరాన్ దగ్గర బాంబు ఉందా లేదా అన్నది పక్కన పెడితే, “బాంబు తయారు చేయగల సామర్థ్యం ఉంది“ అనే భయం మాత్రమే ఇజ్రాయెల్‌ను వణికిస్తోంది. ఈ అనుమానమే పశ్చిమాసియాలో ఆయుధ పోటీకి, నిరంతర ఉద్రిక్తతలకు ప్రధాన కారణం.

**కనిపించని శత్రువు – నెట్‌వర్క్ యుద్ధం**

కరోనా కాలంలో మనం కంటికి కనిపించని వైరస్‌తో ఎలా పోరాడామో, ఇప్పుడు ఆధునిక దేశాలు కంటికి కనిపించని “నెట్‌వర్క్ శత్రువులతో“ పోరాడుతున్నాయి. ఒకప్పుడు యుద్ధం అంటే రెండు సైన్యాలు మైదానంలో ఎదురుపడేవి. ఇప్పుడు యుద్ధం అంటే ఫేస్‌బుక్‌లో వచ్చే ప్రచారం, హ్యాకర్లు చేసే సైబర్ దాడులు, మరియు ఎక్కడో మారుమూల ప్రాంతాల నుంచి ప్రయోగించే డ్రోన్లు. ఇరాన్ ఈ 'అదృశ్య యుద్ధం'లో ఆరితేరిపోయింది. తన నాయకులు భూగర్భంలో ఉన్నా, లేదా అజ్ఞాతంలో ఉన్నా యుద్ధం ఆగదు. ఎందుకంటే ఆజ్ఞలు ఇచ్చేది వ్యక్తులు కాదు, ముందే ప్రోగ్రామ్ చేయబడిన ఒక వ్యవస్థ.

**ముగియని పోరాటం**

మొత్తంగా చూస్తే, ఇరాన్ అమెరికాను లేదా ఇజ్రాయెల్‌ను ఎదురించడం వెనుక ఉన్నది కేవలం ఆయుధ బలం కాదు. అది ఒక సిద్ధాంత బలం. నాయకులు మారవచ్చు, పేర్లు మారవచ్చు, కానీ ఆ దేశం దశాబ్దాలుగా నిర్మించుకున్న 'నిరోధక వ్యవస్థ' చెక్కుచెదరకుండా ఉంది.

ట్రంప్ హెచ్చరికలు, ఇజ్రాయెల్ వైమానిక దాడులు ఇరాన్‌ను గాయపరచవచ్చు కానీ లొంగదీయడం కష్టం. ఎందుకంటే ఈ యుద్ధం ఒక సరిహద్దు కోసం జరుగుతున్నది కాదు. ఇది పశ్చిమాసియాలో ఎవరు 'బాస్' అనే అస్తిత్వ పోరాటం. వ్యక్తులు అదృశ్యమైనా, వ్యవస్థలు యుద్ధం చేస్తూనే ఉంటాయి. ఈ “కనిపించని యుద్ధం“ అంత సులభంగా ముగిసేది కాదు. ప్రపంచం రేపు ఏ మలుపు తిరుగుతుందో చూడాలి అంటే, మనం కేవలం వార్తలను మాత్రమే కాదు, ఆ వార్తల వెనుక ఉన్న ఈ గూఢ వ్యూహాలను కూడా చదవాలి.

# మత్స్యకారుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం



ఉండాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా తమిళనాడు, పుదుచ్చేరి వంటి పొరుగు రాష్ట్రాల జాలర్లు ఏపీ జలాల్లోకి వచ్చి వేట సాగించడం వల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టేందుకు నెల్లూరు తీర ప్రాంతానికి తక్షణమే రెండు ప్రత్యేక గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైతే మరో నాలుగు బోట్లను కూడా పంపి నిఘాను మరింత పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. పొరుగు రాష్ట్రాల జాలర్లు మన సరిహద్దుల్లోకి రాకుండా చూడాల్సిన బాధ్యతను నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తూ కఠిన ఆదేశాలు జారీ చేశారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీర ప్రాంత నిఘా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని సీఎం విమర్శించారు. గతంలో తాము ఏర్పాటు చేసిన 20 నిఘా బోట్లలో 12 బోట్లను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసి నాశనం చేసిందని మండిపడ్డారు. మత్స్యకారుల పొట్టకొట్టేలా గత ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద 217 జీవోను ఇప్పటికే రద్దు చేశామని గుర్తు చేశారు. మత్స్యకారులకు అండగా ఉండటంలో భాగంగా 'మత్స్యకార భరోసా' పథకం కింద వేట నిషేధ కాలపు భృతిని రూ. 20,000లకు పెంచామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.29 లక్షల కుటుంబాలకు రూ. 259 కోట్ల నిధులను నేరుగా జమ చేశామని వెల్లడించారు. ఏపీ జలాల్లో ఇతర ప్రాంతాల వేటను సాగనివ్వబోమని, స్థానిక జాలర్లకు అన్యాయం జరగకుండా చూడటం తన బాధ్యతని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# డైవర్షన్‌లో భాగమే అమరావతి తీర్మానం

అమరావతి రాజధాని పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ సరికొత్త డ్రామాలు ఆడుతోందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం రెండో విడత ల్యాండ్ పూలింగ్ కోసం చేసిన జిమ్మిక్కు మాత్రమేనని ఆరోపించారు.

ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని మండిపడ్డారు. 2028 లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతూనే, మరోవైపు రాజధానిని మార్చేస్తారని ప్రచారం చేయడం ప్రభుత్వానికే తమపై నమ్మకం లేదనడానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**రాజధాని పనుల్లో భారీ అవినీతి.. కమీషన్ల కోసమే అడ్వాన్స్‌లు**

అమరావతి అభివృద్ధి పేరుతో రాష్ట్రంపై రూ. 2 లక్షల కోట్ల భారానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని వెలంపల్లి ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడేళ్లలో ఒక్క శాశ్వత భవనాన్ని కూడా నిర్మించలేకపోయారని, కేవలం డిజైన్ల కోసమే రూ. 400 కోట్లు వృధా చేశారని ఆరోపించారు. తమ అనుచర కంపెనీలకే టెండర్లు కట్టబెడుతూ, 4 శాతం ఎక్సెస్‌తో పనులు ఇవ్వడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందన్నారు. 2024 తర్వాత తీసుకున్న రూ. 13 వేల కోట్ల రుణాల్లో, దాదాపు రూ. 5,000 కోట్లు కేవలం కమీషన్ల కోసమే మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో ఇచ్చారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అందుకే క్షేత్రస్థాయిలో పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు.

**అయోమయంలో రైతులు.. అప్పుల ఊబిలో ప్రాజెక్టు**

రాజధాని కోసం భూములిచ్చిన రైతుల పరిస్థితి నేడు అత్యంత దారుణంగా మారిందని వెలంపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్ల అభివృద్ధి లేదు, రోడ్లు లేవు, కనీసం తమ ప్లాట్ ఎక్కడుందో కూడా తెలియని స్థితిలో రైతులు ఉన్నారని పేర్కొన్నారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క రూపాయి ఆదాయం కూడా తీసుకురాలేకపోయిందని నిలదీశారు. 47 వేల కోట్ల అప్పులకు ప్రభుత్వ గ్యారంటీలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, అక్కడ జరుగుతున్న అవినీతిని, పారదర్శకత లేని పనులనే ప్రశ్నిస్తున్నామని వెలంపల్లి స్పష్టం చేశారు.

**మండలిని విస్మరించడం రాజ్యాంగ విరుద్ధం: ఎమ్మెల్సీ ఇసాక్ బాషా**

రాజధానికి చట్టబద్ధత కల్పిస్తామంటూ ప్రభుత్వం చేస్తున్న తీర్మానాలపై వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఇసాక్ బాషా నంద్యాలలో మండిపడ్డారు. శాసన మండలిని విస్మరించి కేవలం అసెంబ్లీలో మాత్రమే తీర్మానం ప్రవేశపెట్టడం వెనుక ప్రభుత్వానికి దురుద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. మండలిలో చర్చ జరిగితే ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే భయంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

చట్టబద్ధత పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. అమరావతి నిర్మాణంలో స్క్వేర్ ఫీట్‌కు రూ. 11 వేల వరకు ఖర్చు చూపడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఇసాక్ బాషా అనుమానం వ్యక్తం చేశారు.

# సర్కారుకు విజయసాయిరెడ్డి సూటి ప్రశ్నలు

అమరావతి కోసం భూములిచ్చిన రైతుల పరిస్థితిపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 2015లో ల్యాండ్ పూలింగ్ కింద భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు దక్కిందేమిటని ఆయన ప్రశ్నించారు. గడిచిన 11 ఏళ్లలో రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఏ ఒక్కరైనా ఇల్లు కట్టుకోగలిగారా? కమర్షియల్ స్థలాల్లో ఒక్క షాపింగ్ కాంప్లెక్స్ అయినా నిర్మించగలిగారా? అని నిలదీశారు. కేవలం నామ మాత్రపు వార్షిక కౌలు ఇవ్వడం వల్ల రైతుల ఆర్థికాభివృద్ధి కుంటుపడి ందని, వారి త్యాగాలకు సరైన ప్రతిఫలం దక్కలేదని విమర్శించారు.

**సానుభూతి వద్దు.. చట్టబద్ధమైన నష్టపరిహారం కావాలి**

శాసనసభలో పాలకపక్ష సభ్యులు చెప్పే భావోద్వేగపూరిత మాటలపై విజయసాయి రెడ్డి మండిపడ్డారు. “రైతులకు కావాల్సింది ఎమోషనల్ డైలాగులు, సానుభూతి కాదు.. వారికి జరిగిన నష్టానికి సరైన న్యాయం కావాలి“ అని స్పష్టం చేశారు. కేవలం ప్లాట్లు ఇవ్వడం మాత్రమే సరిపోదని, 'ఫెయిర్ కాంపెన్సేషన్ చట్టం 2013' ప్రకారం రైతులకు అదనపు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజధాని భవనాల పునాదులు రైతుల త్యాగాల మీద ఉన్నాయని గుర్తు చేస్తూ, భూములిచ్చిన వారు సంతోషంగా లేనప్పుడు ఆ భారీ భవనాలు ఎవరి కోసం నిర్మిస్తున్నారని ప్రశ్నించారు.

**నిరుపేదల ఇళ్ల పట్టాల రద్దుపై ఆగ్రహం**

అమరావతి ప్రాంతంలోని అసైన్డ్ భూముల విషయంలోనూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

అసలు సిసలైన 'ఒరిజినల్ ఎసైనీలకే' పూర్తిస్థాయి నష్టపరిహారం అందాలని కోరారు. అదేవిధంగా, గత ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఆ ప్లాట్లను తక్షణమే ఆ నిరుపేదలకు తిరిగి ఇచ్చి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజల పొట్ట కొట్టి నిర్మించే రాజధాని వల్ల ఎవరికీ మేలు జరగదని ఆయన హెచ్చరించారు.

# టిడ్కో ఇళ్ల పంపిణీ క్రెడిట్ చోరీ

9 లక్షల ఇళ్లు పూర్తి కావచ్చాయని, మరో 11 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. సుమారు రూ. 32 వేల కోట్ల విలువైన 72 వేల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత జగన్‌దేనని అన్నారు. నిరూపించేందుకు తాము ఎక్కడైనా వస్తామని సవాల్ విసిరారు. నాయుడుపేటలో పంపిణీ చేస్తున్న ఇళ్లు కూడా గత ప్రభుత్వంలో పూర్తి చేసినవేనని ఆయన గుర్తు చేశారు. 300 చదరపు అడుగుల టిడ్కో ఇంటిని కేవలం ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదన్నారు. 1.43 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. మిగిలిన కేటగిరీ ఇళ్లకు కూడా 50 శాతం రాయితీ ఇచ్చామని, మొత్తం మీద టిడ్కో లబ్ధిదారులకు రూ. 12,021 కోట్ల ప్రయోజనం కల్పించామని గణాంకాలతో వివరించారు. చంద్రబాబు హయాంలో కేవలం అవినీతి మాత్రమే జరిగిందని, ఒక్కో లబ్ధిదారునిపై రూ. 7.2 లక్షల అప్పు భారం మోపారన్నారు.

**ఒక్క కొత్త ఇల్లు కట్టకుండా ప్రచారమన్న మేరుగు నాగార్జున**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క నిరుపేదకు కూడా కొత్తగా ఇల్లు కట్టించిన దాఖలాలు లేవని మాజీ మంత్రి మేరుగు నాగార్జున విమర్శించారు. జగనన్న కాలనీల పేరుతో గతంలో ఊర్లకు ఊర్లే నిర్మించామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి దాదాపు రూ. 2.70 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి నేతలు పాత ఇళ్లకు రంగులు మార్చి, తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం 'క్రెడిట్ దోపిడీ' అని అభివర్ణించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలు ఉండకూడదనే కుట్రతో కూటమి ప్రభుత్వం ఆర్–5 జోన్‌లో ఇచ్చిన 50,793 ఇళ్ల పట్టాలను రద్దు చేయడం అత్యంత దారుణమన్నారు.

# ఇరాన్‌ను చుట్టేస్తున్న అమెరికా బలగాలు



జలసంధిపై ఇరాన్ పట్టును తగ్గించి, అంతర్జాతీయ నౌకాయానాన్ని పునరుద్ధరించడం కూడా ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమని విశ్లేషకులు భావిస్తున్నారు.

**రంగంలోకి ఎలైట్ దళాలు :** ఈ యుద్ధ తంత్రంలో భాగంగా అమెరికా తన అత్యంత శక్తివంతమైన యూఎస్ఎస్ ట్రిపోలి యుద్ధనౌకను పంపింది. ఇందులో 3,500 మందికి పైగా మెరైన్ సైనికులు ఉన్నారు. అలాగే, కేవలం 24 గంటల్లోనే ఎక్కడికైనా చేరుకోగల 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌కు చెందిన 2,000 మంది పారాట్రూపర్లను కూడా రంగంలోకి దింపింది. కాలిఫోర్నియా నుండి యూఎస్ఎస్ బాక్సర్ యుద్ధనౌక మరిన్ని స్టెల్త్ ఫైటర్ జెట్లతో ఇరాన్ వైపు పయనమైంది. ఇప్పటికే ఖతార్, కువైట్, బహ్రెయిన్, యూఏఈలలో ఉన్న అమెరికా స్థావరాలు పూర్తి యుద్ధ సన్నద్ధతతో ఉన్నాయి.

**మరో ఆఫ్ఘనిస్తాన్ భయం :** అయితే, ఈ భారీ సైనిక మోహరింపుపై అమెరికాలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇరాక్, అఫ్ఘానిస్థాన్ యుద్ధాల్లో అమెరికా ఏ విధంగా కూరుకుపోయిందో, ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ అదే పునరావృతమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరాన్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ, అమెరికా గనుక భూతల దాడికి దిగితే పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని మందుపాతరలతో నింపేస్తామని, డ్రోన్ దాడులతో భారీ నష్టాన్ని కలిగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. శాంతి చర్చలు విఫలమవ్వడం, ఇరు దేశాలు పట్టుదలకు పోతుండటంతో పశ్చిమాసియాలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

# అమరావతిపై వైసీపీ వైఖరి ఏంటి?

ప్రతి ప్రాజెక్టులోనూ వాటాలు, భాగస్వామ్యాలు అడిగారని, అందుకే పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని విమర్శించారు. మూలపేట పోర్టు పనుల్లో 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమేనని, పని చేసే ప్రభుత్వం తమదని ఆమె స్పష్టం చేశారు. ప్రతి విషయంలోనూ వైసీపీ నేతలు 'క్రెడిట్ చోరీ'కి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

**రాజధానిపై సమాధానం చెప్పాలి**

రాజధాని అమరావతి విషయంలో వైసీపీ నాయకులు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని హోంమంత్రి అనిత ఆరోపించారు. శాసనమండలిలో అమరావతిపై తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్న వైసీపీ నేతలు, అసలు అమరావతిని రాజధానిగా మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నారో లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. అమరావతిని స్వాగతించే పక్షంలో అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. అభివృద్ధి కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదన్నదే తమ ప్రభుత్వ విధానమని ఆమె తేల్చి చెప్పారు.

**శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం**

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని అనిత తెలిపారు. ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు 'శక్తి టీమ్స్' నిరంతరం పటిష్టంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కేవలం రాజకీయ విమర్శలు చేయడం మాని, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.

# ట్రంప్‌కు మొజ్తబా షాక్

“అసలు అతను బతికే ఉన్నాడా? ఉంటే బయటకెందుకు రావడం లేదు?“ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీపై గత కొద్దిరోజులుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కురిపిస్తున్న ప్రశ్నలివి. అయితే, వీటన్నింటికీ మొజ్తబా ఒక స్పష్టమైన సందేశమిచ్చారు. యుద్ధం మొదలైనప్పటి నుండి అజ్ఞాతంలోనే ఉంటూ, కేవలం ప్రకటనల ద్వారానే పాలిస్తున్న మొజ్తబా, తాజాగా ఇరాక్ ప్రజలకు, అక్కడి మత పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ పంపిన సందేశం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది.

**సందేశంలో ఏముంది?**

అమెరికా, ఇజ్రాయెల్ దేశాల దురాక్రమణకు వ్యతిరేకంగా ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్ ప్రజలకు మొజ్తబా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా షియా మత గురువు గ్రాండ్ అయతొల్లా అలీ సిస్తానీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ లేఖను విడుదల చేశారు. ఇరాన్ రాయబారి ద్వారా ఈ సందేశం చేరవేశారు. ఈ యుద్ధంలో విజయం తమదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ట్రంప్ విమర్శలు.. ఇరాన్ వివరణ**

గత వారమే ట్రంప్ మాట్లాడుతూ.. “మేము ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాం కానీ, ఆ మొజ్తబా గురించి మాకు సమాచారం లేదు. అతను బతికున్నాడో లేదో కూడా తెలియదు“ అని ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి 28న జరిగిన వైమానిక దాడిలో మొజ్తబా తండ్రి అలీ ఖమేనీ మరణించగా, అదే దాడిలో మొజ్తబా కూడా తీవ్రంగా గాయపడ్డారని, అందుకే ఆయన బహిరంగంగా కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. అయితే ఇరాన్ ప్రభుత్వ టీవీ మాత్రం, ఆయన కోలుకుంటున్నారని, త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని సంకేతాలిస్తోంది.

ప్రతి పథంలో నాదేశం ప్రతి పదం - ప్రజా పక్షం

మంగళవారం. 31 మార్చి 2026

www.naadesam.com

# అమరావతి అమేయం.. అజరామరం

## నవ్యాంధ్ర ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో 2026 మార్చి 28 ఒక చారిత్రాత్మక దినంగా నిలిచిపోతుంది. రాష్ట్ర భవిష్యత్తుకు ఊపిరిపోసే 'అమరావతి' రాజధాని విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, గత ప్రభుత్వం తీసుకున్న 'మూడు రాజధానుల' నిర్ణయాన్ని రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇది కేవలం ఒక రాజకీయ తీర్మానం మాత్రమే కాదు, ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశల ఆకాంక్షలకు, వేలాది మంది రైతుల త్యాగాలకు లభించిన చట్టబద్ధమైన గుర్తింపు. అమరావతిని అంగుళమైనా కదల్చలేరనే నమ్మకాన్ని ఈ తీర్మానం ప్రజల్లో బలపరిచింది.

**సంక్షోభం నుంచి సంకల్పం వరకు**

2014లో విభజన గాయాలతో మిగిలిన నవ్యాంధ్రకు ఒక గుర్తింపును, ఆదాయ వనరును కల్పించాలనే సంకల్పంతో 2015లో అమరావతికి పునాది పడింది. రాష్ట్ర నడిబొడ్డున, కృష్ణానది తీరాన విజయవాడ-గుంటూరు నగరాల మధ్య అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రాజధానిని నిర్మించాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం ముఖ్యమంత్రి పిలుపును నమ్మి, 34 వేల ఎకరాల సారవంతమైన భూమిని 'భూసమీకరణ' పద్ధతిలో రైతులు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. అయితే, 2019లో జరిగిన అధికార మార్పిడి రాజధాని ప్రస్థానాన్ని తలకిందులు చేసింది. అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదన అమరావతిని ప్రశ్నార్థకం చేసింది. ఈ క్రమంలో రైతులు, మహిళలు ఐదేళ్ల పాటు నిరంతర పోరాటం చేశారు. ఎన్నో నిర్బంధాలు, అవమానాలు ఎదురైనా 'అమరావతి పరిరక్షణ ఉద్యమం' అజరామరంగా సాగింది. చివరకు 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాజధానిపై సందిగ్ధత తొలగిపోయింది.

**చట్టబద్ధమైన భద్రత ఉ కేంద్రం వైపు చూపు**

రాజధాని విషయంలో భవిష్యత్తులో మరే ప్రభుత్వం వచ్చినా ఇలాంటి ప్రయోగాలు చేయకుండా ఉండాలంటే బలమైన చట్టబద్ధత అవసరమని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం గుర్తించింది. 2014 విభజన చట్టంలో 'ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుంది' అని ఉన్నప్పటికీ, అది 'అమరావతి' అని స్పష్టంగా పేర్కొనలేదు. ఈ లొసుగును ఆసరాగా చేసుకునే గతంలో గందరగోళం నెలకొంది. అందుకే, విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో 'అమరావతి' అనే పదాన్ని చేర్చాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. దీనివల్ల అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ లభించడమే కాకుండా, పారిశ్రామికవేత్తల్లో మరియు పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరుగుతుంది.

**ఆదాయ వనరుగా రాజధాని**

రాజధాని కేవలం భవనాల సముదాయం కాదు, అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఒక 'గ్రోత్ ఇంజన్'. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం ఎంతటి ప్రాముఖ్యతను సంతరించుకుందో నేటి గణాంకాలే చెబుతున్నాయి. 2024 లెక్కల ప్రకారం తెలంగాణ సొంత ఆదాయంలో సుమారు 70 నుంచి 75 శాతం ఒక్క హైదరాబాద్ నుంచే లభిస్తోంది. రాజధాని వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించే వారికి ఇది ఒక పాఠం. అదే విజన్‌తో అమరావతిని తొమ్మిది రకాల నగరాల (న్యాయ, విద్యా, పారిశ్రామిక, క్రీడలు మొదలైనవి) సమాహారంగా తీర్చిదిద్దుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం దీన్ని 'సెల్ఫ్ ఫైనాన్స్' ప్రాజెక్టుగా మలిచింది. రాజధాని అభివృద్ధి చెందుతున్న కొద్దీ అక్కడ సృష్టించబడే సంపద రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుంది.

**పెట్టుబడుల వెల్లువ – పారిశ్రామిక ప్రగతి**

రాజధాని నిర్మాణంతో పాటు పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2025-26లో దావోస్ వేదికగా జరిగిన పారిశ్రామిక సదస్సుల్లో ముఖ్యమంత్రి చేసిన కృషి ఫలితంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. సుమారు రూ. 84 వేల కోట్లతో ఆర్ఎమ్‌జెడ్ (RMZ) గ్రూప్ మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చింది. ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రూ. 1.47 లక్షల కోట్లతో మెగా స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించాయి. విశాఖపట్నంలో గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) హబ్ ఏర్పాటు చేస్తుండగా, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి తొమ్మిది ఐటీ దిగ్గజాలు తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయి. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

**అమరావతి ప్రాభవం – చారిత్రక నేపథ్యం**

అమరావతికి వేల ఏళ్ల చారిత్రక నేపథ్యం ఉంది. శాతవాహన సామ్రాజ్యానికి రాజధానిగా, బౌద్ధ మతానికి కేంద్రంగా, ఆచార్య నాగార్జునుడి వంటి మేధావుల తాత్విక చర్చలకు వేదికగా ఇది విరాజిల్లింది. 1797లో కర్నల్ కాలిన్ మెకంజీ ఇక్కడి బౌద్ధ స్థూపాన్ని సందర్శించి దీని విశిష్టతను ప్రపంచానికి చాటారు. అటువంటి చారిత్రక వైభవం ఉన్న ప్రాంతం ఇప్పుడు ఆధునిక ఆంధ్రప్రదేశ్ భవితకు దిక్సూచిగా మారుతోంది. ఇది కేవలం ఒక ప్రాంతానికి చెందినది కాదు, ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి తెలుగువాడి ఆశల ప్రతిరూపం. అమరావతి అంటే అక్షరాలా 'మరణం లేని నగరం'. ఐదేళ్ల విధ్వంసం తర్వాత నవ్యాంధ్ర మళ్లీ పునర్నిర్మాణ బాట పట్టింది. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం కావడం, హంద్రీనీవా ద్వారా రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడం, దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతాన్ని ఆంధ్రప్రదేశ్‌కు రప్పించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు తన అనుభవాన్ని రంగరించి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తూ 'విజన్ 2047' దిశగా అడుగులు వేస్తున్నారు. అమరావతి ఇక కేవలం ఒక కల కాదు, అది ఐదున్నర కోట్ల ఆంధ్రుల అజేయమైన అస్తిత్వం.

పారుపల్లి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్

# వేటపాలెం బూత్ కమిటీ కన్వీనర్లతో కరణం వెంకటేష్ భేటీ



చీరాల, మార్చి 30(నాదేశం) :నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. వేటపాలెం మండలం రామన్నపేటలో పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా బూత్ స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయడంపై వెంకటేష్ కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మండల నాయకులతో కలిసి భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై చర్చించిన ఆయన కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంతో వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు సాదు రాఘవ, మాజీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ల అధ్యక్షులు సిక సురేష్, షేక్ హుమాయున్ కబీర్,సర్పంచ్ రమణ, ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, జంగం మహేష్, ఏరాసు ఉమామహేశ్వరరావు, గవిని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవంగా పీ4 అమలు



**నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శకులు కావాలి**

**అసమానతలు తగ్గాలి... సమాన అవకాశాలు దక్కాలి**

**పేదలకు సాయమే కాదు.. మార్గ నిర్దేశమూ చేయాలి.**

**తిరుపతి పద్మావతీ మహిళా యూనివర్సిటీలో పీ4 వార్షికోత్సవాల్లో సీఎం చంద్రబాబు**

**తిరుపతి, మార్చి 30:** సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి, పేదల జీవన ప్రమాణాలు పెంచడమే పీ4 లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో అసమానతలు తగ్గించేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. తిరుపతి శ్రీ పద్మావతీ మహిళా యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 వార్షికోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన లక్ష్యంతో చేపట్టిన పీ4 కార్యక్రమంపై వీడియో ప్రదర్శించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శులు అందిస్తున్న ఆర్థిక చేయూత , గ్రామాల్లో తీసుకొచ్చిన మార్పులతో పాటు జీవనోపాధి, వివిధ రంగాల్లో శిక్షణ, చదువుకు సాయం, గృహ నిర్మాణం వంటి వాటిల్లో లబ్ధి పొందిన బంగారు కుటుంబాలకు సంబంధించి ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రదర్శించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

**మార్పునకు నాంది పలికాం**

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 మహా యజ్ఞం ప్రారంభించి ఏడాది అయినందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదరికం లేని సమాజం కోసం మొదలు పెట్టిన ఈ పవిత్ర కార్యక్రమంలో నిస్వార్థంగా సేవ చేసిన వారందరికీ పాదాభివందనాలు చేస్తున్నాను. మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను . ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపడతాం కానీ ఈ కార్యక్రమం ఇచ్చిన తృప్తి మరెందులోనూ లేదు. ఇది మొదటి అడుగు మాత్రమే. ఒక్క ఏడాదిలో 2 లక్షలకు పైగా కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదల్ని 10 శాతం సంపన్న వర్గాలు ఆదుకోవాలంటూ ఆరోజు నేనిచ్చిన పిలుపునకు ప్రతి ఒక్కరూ అద్భుతంగా స్పందించారు. గతేడాది ఉగాది నాడు పీ4 ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాది నాటికి 2 లక్షల కుటుంబాల్లో మార్పు తేవడం ఎంతో సంతృప్తినిచ్చింది. గడచిన 12 నెలల్లో 1.06 లక్షల మంది మార్గదర్శులు ముందుకొచ్చి 10.97 లక్షల మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రంలో ఎవరూ ఒంటరి కాదు. ప్రజల కష్టాలను పంచుకునే వారుంటారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవతంగా అమలు చేశాం. 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. దీని కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాదికి రూ. 33 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం, దివ్యాంగ శక్తి, మత్స్యకారసేవలో, ఆటో డ్రైవర్ల సేవలో, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఒకప్పుడు సంపద తక్కువగా ఉండేది. ఇప్పుడు పెరిగింది. పెరిగిన సంపదతో పాటు వ్యత్యాసాలూ పెరిగాయి. సంపద సృష్టించడానికి, మెరుగైన వసతులు కల్పించేందుకు పీ3 ఉపయోగపడింది. పీ4తో సమాజంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి. 25 ఏళ్ల క్రితం నేను హైదరాబాద్ లో ఐటీ ప్రారంభిస్తే హేళన చేశారు. నా పిలుపును అందుపుచ్చుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నతస్థానాల్లో నిలిచారు. ఆనాడు జన్మభూమి వంటి కార్యక్రమాలకు పిలుపునిస్తే... ప్రజలు, ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. గ్రామాల్లో మార్పులు తెచ్చారు. జన్మభూమి ప్రోగ్రామ్ ఒక కేస్ స్టడీ. పేదరిక నిర్మూలన కోసం ఇదే తరహా కార్యక్రమం అమలు చేయాలని పీ4 ఉద్యమం తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**గివ్ బ్యాక్ టు ది సొసైటీ**

గివ్ బ్యాక్ టుది సొసైటీ పేరిట పీ4 ఉద్యమానికి ఊపిరిపోశాం. ఒకసారి సాయం చేసి వదిలేయకూడదు. మధ్యలో వదిలేస్తే అనుకున్న ఫలితాలు రావు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, ప్రధాని మోదీ వంటి వారంతా దిగువ, మధ్య తరగతి కుటుంబాల్లో పుట్టి అవకాశాలను అందిపుచ్చుకున్నవారే. కుప్పంలో టీవీఎస్, మెగా, అదానీ కంపెనీలు 8,904 కుటుంబాలను దత్తత తీసుకున్నాయి. పీ4 కింద ఒక సొసైటీ ఏర్పాటు చేశాం. వారు నిరంతరం పని చేస్తారు. శ్రీనిరాజు వంటి వారు పీ4 కింద మరింత సాయం చేస్తామని చెప్పడం అభినందనీయం. రెండో ఏడాది పూర్తయ్యే నాటికి మరింత మంది బంగారు కుటుంబాలకు సాయం చేయాలి. పేదలకు వీలైంతన సాయం చేసి పీ4 ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

**దేశ నిర్మాణంలో మార్గదర్శులు భాగస్వాములు**

మార్గదర్శులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించడంతో పాటు వారి గౌరవం పెంచేందుకు నావంతు కృషి చేస్తాను. మార్గదర్శులు చేసే కార్యక్రమాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహకరిస్తాం. అలాగే మార్గదర్శులను అవార్డులతో సత్కరిస్తున్నాం. రాష్ట్రస్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరిట మూడు అవార్డులు అందిస్తున్నాం. జిల్లా స్థాయిలో విశిష్ఠ మార్గదర్శి పేరిట ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు, నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గదర్శులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్నాం. నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు కావాలి. ఆకాశమే హద్దుగా సాయం చేయాలి.. మనందరం అట్టడుగున ఉండే పేదల జీవితాలకు చేయూత అందించాలి. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. దీనికి మార్గదర్శులుగా మారి అందరూ చేతులు కలిపి స్వర్ణాంధ్ర 2047 సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అనంతరం పీ4 ప్రయాణం వార్షిక హ్యాండ్ బుక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం పేదలకు అండగా నిలిచిన వారికి పీ4 అవార్డుల ప్రదానం జరిగింది.

# మాజీ సర్పంచ్‌ల బకాయిలపై బీజేపీ ఆగ్రహం.. నిధుల విడుదలకు డిమాండ్




తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల బకాయిల సమస్య మరోసారి రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ సర్పంచ్‌ల సంఘం నేతలు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును కలిసి తమ సమస్యలను వివరించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి కూడా ఇప్పటికీ తమకు రావాల్సిన డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అప్పులు చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని బీజేపీని ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లిస్తున్నదని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు సర్పంచ్‌లకు చేరకపోవడం వల్ల గ్రామ పరిపాలన దెబ్బతింటోందని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సర్పంచ్‌లకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. తమ హక్కుల కోసం ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధింపులకు గురి చేశారని, కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా మాజీ సర్పంచ్‌ల సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ కింద సుమారు రూ.640 కోట్లు విడుదల అయినప్పటికీ, ఆ నిధులు మాజీ సర్పంచ్‌ల బకాయిల చెల్లింపులకు వినియోగించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. నిధులు అందక గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పరిపాలన కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ సర్పంచ్‌ల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేసిన రామచంద్ర రావు , కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఈ అంశాన్ని మరింత పెద్ద ఉద్యమంగా మార్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ 13వ కాన్వొకేషన్:

## పశువైద్య రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలే లక్ష్యం

**నిరుపేద పశుపోషకులకు ఆధునిక సాంకేతికత చేరువ కావాలి: వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జె.వి. రమణ**

**1056 మంది కొత్త విద్యార్థుల ప్రవేశం.. జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించిన యూనివర్సిటీ**



తిరుపతి, మార్చి 30: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ 13వ ఘనమైన పట్టభద్రుల ప్రదానోత్సవ సభ (కాన్వొకేషన్) సోమవారం యూనివర్సిటీ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ జె.వి. రమణ గారు వార్షిక నివేదికను సమర్పిస్తూ, వర్సిటీ సాధించిన అద్భుత ప్రగతిని వివరించారు.

ముఖ్య అంశాలు:

**1. జాతీయ స్థాయిలో అగ్రగామి:**

దేశంలోని పశువైద్య విశ్వవిద్యాలయాల్లో మన వర్సిటీ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకును, వ్యవసాయ అనుబంధ రంగాల్లో 33వ ర్యాంకును కైవసం చేసుకోవడం గర్వకారణమని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. ఐసీఏఆర్ (ఇకార్) గుర్తింపును 2027 వరకు పొడిగించడం వర్సిటీ నాణ్యతకు నిదర్శనమన్నారు.

2. నూతన ఆవిష్కరణలు – వర్చువల్ ల్యాబ్స్:

పశువైద్య విద్యలో దేశంలోనే సరికొత్త విప్లవం తీసుకొస్తూ, నాహెప్ (నహీప్) సహకారంతో తిరుపతిలో 'వర్చువల్ డిసెక్షన్ ల్యాబ్' (వర్చ్యువల్ డిసెక్షన్ ల్యాబ్) ఏర్పాటు చేశామని, ఇది విద్యార్థులకు ప్రాక్టికల్స్‌లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

3. పరిశోధనలు – జాతి సంపద రక్షణ:

ప్రపంచంలోనే అతి చిన్న ఆవుల జాతి అయిన 'పుంగనూరు ఆవుల' సంరక్షణకు గాను ఐసీఏఆర్ నుండి బ్రీడ్ కన్జర్వేషన్ అవార్డు దక్కించుకున్నామని తెలిపారు. అలాగే పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ (ఖుూా) తో కలిసి ఆంత్రాక్స్ వ్యాధి నిర్ధారణపై రూ. 2.07 కోట్ల భారీ ప్రాజెక్టును చేపట్టినట్లు వెల్లడించారు.

**4. అత్యాధునిక మౌలిక సదుపాయాలు:**

విద్యార్థుల కోసం అన్ని వసతులతో కూడిన సెంట్రల్ లైబ్రరీని, స్మార్ట్ క్లాస్ రూమ్‌లను అందుబాటులోకి తెచ్చామని, దక్షిణ భారతదేశంలోనే మొదటిసారిగా రేబిస్ (ఃఖుఎఅవం) వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.

**5. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు:**

ఈ విద్యా సంవత్సరంలో 1056 మంది విద్యార్థులు కొత్తగా చేరారని, పట్టాలు పొందిన విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. టీటీడీ సహకారంతో నాణ్యమైన పశుగ్రాసం అందించేందుకు మిక్సింగ్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రగతి పథంలో నాదేశం
ప్రతి పదం - ప్రజా పక్షం
మంగళవారం 31 మార్చి 2026
www.naadesam.com



# ఇరాన్‌పై అణుదాడికి సన్నాహాలు..
# ఐక్యరాజ్యసమితిలో పదవికి రాజీనామా చేసిన దౌత్యవేత్త!

ఐక్యరాజ్యసమితి దౌత్యవేత్త మహమద్ సఫా తన పదవికి రాజీనామా చేస్తూ, సంచలన ఆరోపణలు చేశారు. ఇరాన్‌పై అణ్వాయుధాలు ప్రయోగించేందుకు ఐక్యరాజ్యసమితిలోని ఓ వర్గం మద్దతు ఇస్తోందని, ఈ మానవత్వ వ్యతిరేక నేరంలో తాను భాగస్వామిని కాలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తన ఎక్స్ ఖాతాలో ఒక లేఖ ద్వారా ఆయన వెల్లడించారు. “ఇరాన్‌పై అణుదాడికి ఐక్యరాజ్యసమితి 'సహకారం' అందిస్తోందన్న విషయాన్ని ప్రజలు గ్రహించడం లేదు. టెహ్రాన్ ఒక ఖాళీ ఎడారి కాదు. అక్కడ కుటుంబాలు, పిల్లలు, కలలు కనే మనుషులు ఉన్నారు. యుద్ధం కోరుకునే వారు మానసికంగా అనారోగ్యంతో ఉన్నట్టే“ అని సఫా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుమారు కోటి మంది జనాభా ఉన్న టెహ్రాన్‌పై అణుదాడి చేస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవాలని, వాషింగ్టన్, బెర్లిన్, లండన్ వంటి నగరాలపై ఇలాంటి దాడి జరిగితే పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ నిజాన్ని బయటపెట్టడం కోసమే తన దౌత్యపరమైన కెరీర్‌ను వదులుకున్నానని, ముప్పు ఏర్పడకముందే దీన్ని ఆపాలని ప్రపంచ ప్రజలకు పిలుపునిచ్చారు. మహమద్ సఫా 2016 నుంచి 'పేట్రియాటిక్ విజన్' (పీవీఏ) అనే అంతర్జాతీయ సంస్థకు ఐక్యరాజ్యసమితిలో ప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఈ సంస్థకు ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలిలో ప్రత్యేక సలహా హోదా ఉంది. 2013 నుంచి ఆయన పీవీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. గత మూడేళ్లుగా తాను ఎంతో ఓపిక పట్టానని, 2023లోనే రాజీనామా చేయాలని భావించినట్లు సఫా చెప్పారు. 2023 అక్టోబర్‌లో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత తన అభిప్రాయాల కారణంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్‌ను విమర్శించడానికి ఐక్యరాజ్యసమితిలోని కొందరు సీనియర్ అధికారులు ఇష్టపడటం లేదని ఆయన ఆరోపించారు. ఒక 'శక్తివంతమైన లాబీ' కొత్త ప్రపంచ వ్యవస్థను సృష్టించిందని, దానికి కొందరు ఐక్యరాజ్యసమితి అధికారులు 'సేవ' చేస్తున్నారని విమర్శించారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల ప్రజాధనం వృథా

### ప్రాజెక్టు నిర్మాణ లోపాలను ఎత్తిచూపిన కేంద్రం

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ రాజ్యసభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు కోసం వెచ్చించిన లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం వృథాగా నీళ్లలో పోశారని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టు వైఫల్యానికి కేవలం ప్లానింగ్, డిజైన్ లోపాలే ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన నివేదికను ఆయన ఉటంకించారు.

## కేసీఆర్ లేకపోతే రేవంత్ లేడు:
# ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శైలే వేరు. ప్రత్యర్థులపై విమర్శలు చేయడంలో ఎంతటి వాడి వేడిని ప్రదర్శిస్తారో, అదే సమయంలో వ్యంగ్యాస్త్రాలతో రాజకీయ చతురతను కూడా అంతే స్థాయిలో చాటుతుంటారు. సోమవారం అసెంబ్లీలో సన్నబియ్యం పంపిణీ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి భోజనం చేసిన రేవంత్ రెడ్డి, అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.



**రావణుడి వల్లే రాముడికి గుర్తింపు**

కేసీఆర్ లేకపోతే తనకు గుర్తింపు ఉండేది కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే దీని వెనుక ఉన్న అసలు అర్థాన్ని ఆయన తనదైన శైలిలో వివరించారు. “మహాభారతంలో శకుని లేకుంటే కృష్ణుడు లేడు.. రామాయణంలో రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం బయటపడింది. అలాగే కేసీఆర్ అరాచక పాలన ఉండబట్టే, నేను చేస్తున్న మంచి పనులు ప్రజలకు స్పష్టంగా తెలుస్తున్నాయి“ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ లేకపోతే తనకు ఈ స్థాయిలో పేరు వచ్చేది కాదని రేవంత్ రెడ్డి చమత్కరించారు.

**కేసీఆర్ గృహ నిర్బంధంలో ఉన్నారా?**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ అనుకుంటున్నారని, కానీ తనకు మాత్రం మరో అనుమానం కలుగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు కలిసి గృహ నిర్బంధం చేశారేమో అని అనిపిస్తోందని ఆరోపించారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై ఘాటు విమర్శలు చేస్తూ.. కాలనాగు కంటే హరీశ్ ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.

**సన్నబియ్యం నియంత్రణకు వ్యవస్థ**

రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 86 శాతం మంది ప్రజలకు సన్నబియ్యం అందుతున్నాయని, దీని కోసం ప్రభుత్వం రూ. 14,560 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. వరి వేస్తే ఉరి అని గత పాలకు

మిగతా 4లో



5లో

## గడ్చిరోలిలో ముగిసిన నక్సల్స్ శకం

### దశాబ్దాల పోరాటానికి తెర



5లో

## ఉద్యమకారులను విస్మరించొద్దు

### హామీలు నెరవేర్చాల్సిందేనన్న విజయశాంతి



## గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

### పొంగులేటిలపై అవినీతి ఆరోపణలు

తెలంగాణలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శాసనసభాపక్షం పోరాటాన్ని ఉధృతం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా సంచలన ఆరోపణలు చేస్తూ సోమవారం గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.

**రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌పై ఫిర్యాదు**

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' హిమాయత్

మిగతా 4లో

## అసెంబ్లీలో సెగలు రేపిన 'గాలి' మాటలు

### ఏలేటికి మంత్రుల స్ట్రాంగ్ కౌంటర్



అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలకు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు ధీటుగా కౌంటర్లు ఇచ్చారు.

**స్పీకర్ చైర్‌పై మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం**

లక్షల కోట్ల కాళేశ్వరం కుంభకోణంతో పాటు ధరణి, మిషన్ భగీరథ, గొర్రెల పంపిణీ, ఫార్ములా ఈ-రేసింగ్ వంటి అక్రమాలపై స్పష్టమైన ఆదేశాలతో సీబీఐ విచారణ జరిపించే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆయన నిలదీశారు. నాడు కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపుతామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి, నేడు దోషులను కాపాడే ప్రయత్నం మానుకుని తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ద్రవ్య

మిగతా 4లో

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ఆగాలి



5లో

## ఖర్గ్ ద్వీపం, చమురు బావులను పేల్చివేస్తాం



6లో



## యుగానికి ఒక్కడు

### మొజ్తాబా బాజప్తా

మొజ్తాబా ఖమేనీ.. ఈ పేరు వింటేనే వైట్ హౌస్ కారిడార్లలో ఒక రకమైన నిశ్శబ్దం ఆవరిస్తుంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కుమారుడిగా మాత్రమే ప్రపంచానికి పరిచయమైన ఈ వ్యక్తి, ఇప్పుడు పశ్చిమాసియా రాజకీయాల్లో ఒక 'అదృశ్య శక్తి'గా మారారు. ఆయన ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు, ఆయన ఆరోగ్యం ఎలా ఉందో సమాచారం లేదు, కనీసం ఆయనను నేరుగా చూసిన వారు కూడా చాలా తక్కువ. కానీ, పశ్చిమాసియాలో ఏ మూల క్షిపణి గర్జించినా, హార్మూజ్ జలసంధిలో ఏ నౌక ఆగిపోయినా, దాని వెనుక మొజ్తాబా మాస్టర్ ప్లాన్ ఉందన్నది కాదనలేని సత్యం. అమెరికా

మిగతా 6లో

# కేసీఆర్ లేకపోతే రేవంత్ లేడు:

# ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు

లు అన్నారని, తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు.

**ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట**

ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ప్రజలందరికీ ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం కొనసాగింపులో ఎలాంటి మార్పులు లేవని, నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని స్పష్టం చేశారు.

**దక్షిణ భారత్‌కు అన్యాయం**

**నియోజకవర్గాల పునర్విభజనపై ఆందోళన**

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే దక్షిణ భారతదేశానికి తీరని అన్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్య పెంచితే ఉత్తర భారతానికే మేలు జరుగుతుందని, అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా ప్రాధాన్యత కోల్పోతాయని హెచ్చరించారు. నిష్పత్తి మారకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్, వంటి నేతలు దక్షిణ భారత్ ప్రయోజనాల కోసం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**సెస్ రూపంలో కేంద్రం దోపిడీ**

కేంద్ర ప్రభుత్వం సెస్ పేరుతో రాష్ట్రాల నుంచి భారీగా నిధులు వసూలు చేస్తోందని, కానీ తిరిగి ఇచ్చేటప్పుడు మాత్రం కేవలం 34 శాతం మాత్రమే ఇస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకే నిధులు మళ్లిస్తున్నారని ఆరోపించారు. డీలిమిటేషన్ అంశంపై త్వరలోనే తెలంగాణలో కూడా అన్ని దక్షిణాది రాష్ట్రాలతో




కలిసి పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆహార కల్తీపై 'హైడ్రా' తరహా అస్త్రం**

**కల్తీగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిందే!**

దేశవ్యాప్తంగా ఎటు చూసినా కల్తీ కోరలు చాచుతున్న తరుణంలో, తెలంగాణలో దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం నామమాత్రపు తనిఖీలు కాకుండా, హైడ్రా, ఈగల్ తరహాలోనే ఒక స్వతంత్ర, అత్యంత శక్తివంతమైన విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కొత్త వ్యవస్థకు విస్తృత అధికారాలు కల్పించనున్నారు. ఎక్కడైనా ఆహార పదార్థాలు, పాలు లేదా ఇతర నిత్యావసరాల్లో కల్తీ జరిగినట్లు తేలితే, క్షణాల్లో స్పందించి కఠిన చర్యలు తీసుకోవడమే ఈ విభాగం ప్రధాన లక్ష్యం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆహార కల్తీగాళ్లపై ఉక్కుపాదం మోపేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఏ విధంగా విరుచుకుపడుతోందో, అదే స్థాయిలో ఆహార కల్తీని అరికట్టేందుకు ఒక శక్తివంతమైన ప్రత్యేక వ్యవస్థను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

**కల్తీగాళ్లను ఏరివేసే వ్యూహం**

ఆహార కల్తీ అనేది అందరి ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో, ప్రభుత్వం ఈ విషయంలో రాజీ పడబోదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకురానున్న ఈ కొత్త వ్యవస్థ అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. హోటళ్లు, తయారీ కేంద్రాలు, ప్యాకేజింగ్ యూనిట్లపై నిరంతరం డేగ కన్ను ఉంచి తనిఖీలు నిర్వహించడమే కాకుండా, కల్తీకి పాల్పడే వారిపై కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా వారి లైసెన్సులను రద్దు చేస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా కల్తీ జరిగినట్లు ఆధారాలు లభిస్తే, ఆ వివరాలను వెంటనే బహిర్గతం చేసి ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**ప్రభుత్వ కఠిన వైఖరి – ప్రజల ఆకాంక్ష**

చెరువుల రక్షణలో హైడ్రా ఏ స్థాయిలో ఫలితాలను ఇస్తుందో, ఆహార కల్తీ విషయంలోనూ అలాంటి ఫలితాలనే ప్రజలు ఆశిస్తున్నారు. "కల్తీ లేని సమాజమే మా లక్ష్యం" అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. కేవలం నగరాలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ తనిఖీలు సాగనున్నాయి. ఈ ప్రత్యేక వ్యవస్థ అందుబాటులోకి వస్తే, కల్తీ మాఫియా నెట్‌వర్క్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# గడ్చిరోలిలో ముగిసిన నక్సల్స్ శకం

మహారాష్ట్రలో దశాబ్దాల కాలంగా మావోయిస్టుల ప్రాబల్యానికి కేంద్రబిందువుగా ఉన్న గడ్చిరోలి జిల్లాలో నక్సలిజం అంతిమ దశకు చేరుకుంది. భద్రతా దళాల వ్యూహాత్మక ఆపరేషన్లు, ప్రభుత్వ సామాజిక కార్యక్రమాలతో ఈ ప్రాంతంలో విప్లవ పోరాటం చరమగీతం పాడుతోంది.

**మావోయిస్టుల గడ్డపై మారిన గాలి :** ఒకప్పుడు దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం ప్రభావిత ప్రాంతంగా ఉన్న గడ్చిరోలిలో గత నాలుగు నెలల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. మావోయిస్టులు తాము నిర్మించుకున్న 'దండకారణ్యం'లో ఈ జిల్లా అత్యంత కీలకం. స్థానిక సానుభూతిపరుల అండదండలతో, అడవిలో పోలీసుల కదలికలను పసిగడుతూ దశాబ్దాల పాటు ఈ ఉద్యమం ఇక్కడ వర్ధిల్లింది. అయితే, గత ఐదేళ్లుగా మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'కమ్యూనిటీ పోలీసింగ్' ఈ పరిస్థితులను తలకిందులు చేసింది. గత నాలుగేన్నర ఏళ్లలో గడ్చిరోలి నుంచి ఒక్క యువకుడు కూడా మావోయిస్టు దళాల్లో చేరకపోవడం గమనార్హం.

**సీ-60 కమాండోల వ్యూహం – గిరిధర్ లొంగుబాటు :** నక్సలిజాన్ని అణచివేసేందుకు గడ్చిరోలి పోలీసులు 'సీ-60' పేరుతో ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక గిరిజనులతో కూడిన ఈ విభాగం, పక్కా సమాచారంతో మావోయిస్టు నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసింది. ముఖ్యంగా 2024 జూన్‌లో మావోయిస్టు కంపెనీ నంబర్ 10 ఇన్‌ఛార్జ్ గిరిధర్ తుమ్రేటి తన భార్యతో కలిసి అప్పటి ఉపముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోవడం ఈ ఉద్యమానికి కోలుకోలేని దెబ్బ తీసింది. గిరిధర్ ఆయుధాలు విడనాడటంతో గడ్చిరోలిలో మావోయిస్టుల వెన్నెముక విరిగినట్లయింది.

**భూపతి లొంగుబాటుతో క్లైమాక్స్ :** జాతీయ స్థాయిలో నక్సలిజం




పతనానికి 2025 అక్టోబర్ 15 ఒక మైలురాయిగా నిలిచింది. సిపిఐ (మావోయిస్ట్) ప్రతినిధి, సెంట్రల్ రీజనల్ బ్యూరో కార్యదర్శి అయిన భూపతి, మరో 60 మంది కేడర్, 54 ఆయుధాలతో సహా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోయారు.

దండకారణ్య ప్రాంతం మొత్తానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న కీలక నేత లొంగిపోవడంతో గడ్చిరోలిలో నక్సలిజం కథ ముగింపు దశకు చేరుకుంది. 2026 ఫిబ్రవరిలో జరిగిన ఫోడెవాడ ఎన్‌కౌంటర్‌లో కీలక నేత ప్రభాకర్‌తో సహా ఏడుగురు నక్సలైట్లు మరణించడం ఈ పతనానికి ఆఖరి అంకంగా నిలిచింది.

**రక్తసిక్తమైన గతం – భద్రతా దళాల బలిదానాలు :** గడ్చిరోలి శాంతి పథంలోకి రావడానికి భద్రతా దళాలు భారీ మూల్యాన్నే చెల్లించాయి. గత రెండు దశాబ్దాల్లో 200 మందికి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. మే 2009, ధనోరా అడవుల్లో 16 మంది పోలీసుల హత్య అక్టోబర్ 2009, లహేరి పోలీస్ స్టేషన్ వద్ద మావోయిస్టుల మెరుపుదాడిలో 17 మంది పోలీసుల మృతి చెందారు. మార్చి 2012, ల్యాండ్‌మైన్ పేలుడులో 12 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల బలయ్యారు. మే 2019లో ఐఈడీ పేలుడులో 15 మంది పోలీసులు, డ్రైవర్ మృతి చెందారు. ఇన్ని దారుణాల తర్వాత, 2021లో కీలక కమాండర్ మిలింద్ తేల్తుంబ్డేతో సహా 26 మంది తిరుగుబాటుదారులు ఎన్‌కౌంటర్‌లో మరణించడంతో పోలీసులు పైచేయి సాధించారు. నేడు గడ్చిరోలి మావోయిస్టుల కబంధ హస్తాల నుండి విముక్తి పొంది, అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

# గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు



సాగర్ మరియు ఓఆర్ఆర్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి వందల కోట్ల విలువైన అక్రమ మైనింగ్‌కు పాల్పడుతోందని గవర్నర్‌కు వివరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

సీబీ-సీఐడీ వద్దు.. హౌస్ కమిటీ లేదా హైకోర్టు జడ్జితో విచారణే కావాలి : అక్రమ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో హరీష్ రావు ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎదురుదాడికి దిగిందని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సీబీ-సీఐడీ విచారణపై తమకు నమ్మకం లేదన్నారు. "సీబీ-సీఐడీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని విభాగం. ఒక మంత్రిపై అదే ప్రభుత్వ విభాగం నిష్పక్షపాతంగా విచారణ జరపడం సాధ్యం కాదు. అందుకే దీనిపై హౌస్ కమిటీ వేయాలని లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని గవర్నర్‌ను కోరాం" అని ఆయన స్పష్టం చేశారు. హౌస్ కమిటీలకు విలువ లేదని మంత్రి శ్రీధర్ బాబు అనడం విడ్డూరమని, ఢిల్లీలో రాహుల్ గాంధీ మాత్రం హౌస్ కమిటీల కోసం డిమాండ్ చేస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**ఇందిరమ్మ 'ఎమర్జెన్సీ' పాలన.. మంత్రి భర్తరఫ్ డిమాండ్**

రాష్ట్రంలో ప్రస్తుతం ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఇదే అంశంపై మండలిలో ప్రశ్నించిన తమ ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రక్షకులే భక్షకులుగా మారి ప్రజా సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యక్తిగత విమర్శలతో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డిని "బ్లాక్ మెయిల్ పాలిటిక్స్‌కు బ్రాండ్ అంబాసిడర్" గా అభివర్ణించారు.

"రైట్ టూ ఇన్ఫర్మేషన్"ను రేవంత్ రెడ్డి "రూట్ టూ ఇన్ కమ్"గా మార్చుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న 14 ప్రధాన అక్రమాలపై విచారణ జరపాలని ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశామని, ఈ దోపిడీని ప్రజా క్షేత్రంలో ఎండగడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ఆగాలి

## తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ యుద్ధాన్ని నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో చొరవ చూపాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

**యుద్ధం వల్ల భారీ ప్రాణనష్టం.. ఆర్థిక విధ్వంసం**

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న పోరాటం వల్ల ఇప్పటికే 4,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ యుద్ధం కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణ మాత్రమే కాదని, దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక విధ్వంసం చోటుచేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యుద్ధ ప్రభావం వల్ల అంతర్జాతీయ మార్కెట్లు అతలాకుతలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**భారత్‌పై తీవ్ర ప్రభావం.. మూడో ప్రపంచ యుద్ధం ముప్పు?**

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు ఆసియా దేశాలపై, ముఖ్యంగా భారతదేశంపై తీవ్ర ప్రభావం చూపుతాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. చమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసులో అంతరాయం వంటి సమస్యలు మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. "ఈ యుద్ధం గనుక తక్షణమే ఆగకపోతే, ప్రపంచ దేశాల భవిష్యత్తు ఆందోళనకరంగా మారుతుంది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం కూడా ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం యుద్ధాన్ని తీవ్రంగా ఖండిస్తోందని, ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తోందని భట్టి స్పష్టం చేశారు. యుద్ధాన్ని ఆపే దిశగా భారత ప్రభుత్వం తక్షణమే దౌత్యపరమైన ప్రయత్నాలు మొదలుపెట్టాలని, అంతర్జాతీయ వేదికలపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ శాసనసభ తీర్మానం చేసింది. విశ్వగురువుగా భారత్ ఈ సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సభ అభిప్రాయపడింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల ప్రజాధనం వృథా



**జాతీయ హోదా డిమాండ్ – కేంద్రం స్పందన**

కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి కోరగా, దానికి మంత్రి ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టులో జరిగిన లోపాలను ప్రస్తుతం కేంద్ర బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోందని, ఇన్ని లోపాలున్న ప్రాజెక్టుపై గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**జల్ జీవన్ మిషన్ నిధులపై నిర్లక్ష్యం**

మరోవైపు తెలంగాణ ప్రభుత్వంపై నిధుల వినియోగం విషయంలో కూడా మంత్రి అసహనం వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం కేటాయించిన నిధులను ఖర్చు చేయడంలో రాష్ట్రం వెనుకబడి ఉందని విమర్శించారు. రాష్ట్రం వద్ద ప్రస్తుతం రూ. 873 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయన్న ఆయన, గత మూడేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ. 194 కోట్లు మాత్రమేనన్నారు. గడిచిన మూడేళ్లుగా తెలంగాణ నుంచి ఒక్క కొత్త స్కీమ్ ప్రతిపాదన కూడా రాలేదని పాటిల్ వెల్లడించారు.

# ఉద్యమకారులను విస్మరించొద్దు



తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు, ప్రస్తుత ప్రభుత్వ వైఖరిపై శాసన మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించడం తగదని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ఉద్యమకారులు లేకుంటే పదవులు ఎక్కడివి?**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ విజయశాంతి మండిపడ్డారు. "ఉద్యమకారులు లేకుంటే అసలు తెలంగాణ వచ్చేదా? వారు లేకుంటే నేడు ముఖ్యమంత్రులు, మంత్రులు అయ్యేవారా?" అని ఆమె నిలదీశారు. తెలంగాణ కోసం సర్వం కోల్పోయిన వారు, సమైక్యాంధ్ర పాలనలో ఎన్నో అవమానాలకు గురయ్యారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చాక కూడా వారి పరిస్థితి మారకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**సోనియా గాంధీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

తెలంగాణ ఇస్తే ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకుంటామని గతంలో సోనియా గాంధీ ఇచ్చిన హామీలను విజయశాంతి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ. 5 లక్షల ఆర్థిక సాయం, నెలకు రూ. 4 వేల పెన్షన్ మరియు రూ. 10 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా, ఈ దిశగా అడుగులు పడకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.

ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన కమిటీ నివేదిక ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని విజయశాంతి విమర్శించారు. కాలయాపన చేయడం వల్ల పోరాట యోధుల ఆశలు నీరుగారిపోతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం మొత్తం ఉద్యమకారుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# అసెంబ్లీలో సెగలు రేపిన 'గాలి' మాటలు

వినిమయ బిల్లుపై మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతుండగా, ప్యానల్ స్పీకర్ స్థానంలో ఉన్న ఎంఐఎం ఎమ్మెల్యే మొహినుద్దీన్ సమయం అయిపోయిందని బెల్ కొట్టడం వివాదానికి దారితీసింది. దీనిపై మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ..

"వందేమాతరాన్ని గౌరవించని వ్యక్తిని చైర్‌లో కూర్చోబెట్టి, మమ్మల్ని మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు" అని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షాన్ని ఇప్పటికే సస్పెండ్ చేశారని, ఇప్పుడు తమను కూడా మాట్లాడనివ్వకపోతే వాకౌట్ చేస్తామని హెచ్చరించారు.

**ఏలేటి మాటలు వెనక్కి తీసుకోవాల్సిందేనన్న పొన్నం :** బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. మహేశ్వర్ రెడ్డి ప్రసంగం మధ్యలో మంత్రులను ఉద్దేశించి "గాలికి తిరుగుతున్నారు" అని వ్యాఖ్యానించడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "తెలంగాణ మాండలికంలో 'గాలికి తిరగడం' అంటే బాధ్యత లేకుండా ఆవారాగా తిరగడం అని అర్థం. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ప్రభుత్వ కార్యక్రమాల కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రులపై ఇలాంటి పదజాలం వాడటం సమంజసం కాదు. మహేశ్వర్ రెడ్డి తన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలి, వాటిని రికార్డుల నుండి తొలగించాలి" అని స్పీకర్‌ను డిమాండ్ చేశారు.

**తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో చెప్పండి?**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న సహకారంపై బీజేపీ నేతలు చేస్తున్న వాదనలను మంత్రి పొన్నం తిప్పికొట్టారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 3,000 కోట్ల రాష్ట్ర వాటాను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి చెల్లిస్తూ, పథకాలను నిరంతరం కొనసాగిస్తోందని వెల్లడించారు. "కేంద్రం నుంచి నిబంధనల ప్రకారం వచ్చే వాటా నిధులు కాకుండా, ప్రత్యేకంగా తెలంగాణకు మీరు ఏం తెచ్చారు? పక్క రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు, నిధులు వస్తుంటే మన రాష్ట్రం పట్ల కేంద్రం ఎందుకు వివక్ష చూపుతోంది? బీజేపీ నేతలు ఆ నిధులు ఎందుకు తీసుకురావడం లేదు?" అంటూ సూటిగా నిలదీశారు.

**మహాత్మా గాంధీ పేరును తొలగించడం శోచనీయం**

గ్రామీణ ప్రాంతాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఉపాధి హామీ పథకానిదని, అలాంటి గొప్ప పథకాన్ని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. ఈ పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గ్రామీణ నిరుపేదలకు అండగా ఉండే ఈ పథకం గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ సభ్యులకు లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 'వీబీ-జీ రామ్ జీ' వంటి కొత్త పథకాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని శ్రీధర్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తుంటే, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. "రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే ఇక్కడ మమ్మల్ని విమర్శించడం కాదు.. మీ కేంద్ర నాయకత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి మేలు జరిగేలా చూడండి" అని ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి హితవు పలికారు.

# గిగ్ వర్కర్లకు రక్షణ కవచం

## అసెంబ్లీలో ‘సంక్షేమ బిల్లు’ ఆమోదం




తెలంగాణలో లక్షలాది మంది గిగ్ వర్కర్ల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, చట్టబద్ధమైన గుర్తింపు కల్పించే “తెలంగాణ ప్లాట్‌ఫాం ఆధారిత గిగ్ వర్కర్ల నమోదు, సామాజిక భద్రత మరియు సంక్షేమ బిల్లు - 2026”కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.

**20 మందితో ప్రత్యేక సంక్షేమ బోర్డు - యూనిక్ ఐడీ**

గిగ్ వర్కర్ల హక్కుల పరిరక్షణ కోసం 20 మంది సభ్యులతో కూడిన ‘సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు’ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో వర్కర్లు, అగ్రిగేటర్లతో పాటు మహిళలు, దివ్యాంగులకు కూడా ప్రాతినిధ్యం ఉంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి వర్కర్కు ఒక ‘యూనిక్ ఐడీ’ కేటాయిస్తారు. దీని ద్వారా స్విగ్గీ, జొమాటో వంటి ఏ సంస్థలో పనిచేసినా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికే అందుతాయి. బిల్లు రూపకల్పనకు ముందు పబ్లిక్ డొమైన్‌లో ఉంచిన డ్రాఫ్ట్‌పై వచ్చిన 65 సలహాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం ఉండదని వివరించామన్నారు.

**సంక్షేమ నిధి - 1 నుండి 2 శాతం లెవీ**

ప్లాట్‌ఫాం సంస్థలు జరిపే ప్రతి లావాదేవీపై 1 శాతం నుండి 2 శాతం వరకు లెవీ సేకరించి ప్రత్యేక సంక్షేమ నిధిని సిద్ధం చేస్తారు. ఈ నిధిని గిగ్ వర్కర్ల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, పెన్షన్, ప్రసూతి ప్రయోజనాల కోసం వినియోగిస్తారు. బోర్డు నిర్వహణ ఖర్చుల కోసం ఈ నిధిలో గరిష్టంగా 5 శాతం మాత్రమే వాడుకునేలా నిబంధనలు రూపొందించారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు**

గిగ్ కార్మికులను ఇబ్బంది పెట్టే అగ్రిగేటర్లపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. ఇందులో భాగంగా ప్లాట్‌ఫాం సంస్థలు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ఎలక్ట్రానిక్ రిటర్న్స్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ నిబంధనలను పాటించని పక్షంలో ప్రభుత్వం భారీ జరిమానాలను ఖరారు చేసింది. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50,000, రెండోసారి రూ. 1,00,000, మూడోసారి కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 1,50,000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తర్వాత కూడా పద్ధతి మార్చుకోకుండా బకాయిలు కొనసాగిస్తే, వాటిపై ఐదు రెట్ల వరకు జరిమానా విధించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

**పారదర్శకత - ఫిర్యాదుల పరిష్కారం**

ఇంతకాలం యాప్ కంపెనీలు పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి, ఆర్డర్లు ఎలా ఇస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై అల్గోరిథమ్ వినియోగంలో వివక్ష ఉండకూడదని, వేతనాలు మరియు కట్టింగుల వివరాలు పారదర్శకంగా ఉండాలని బిల్లు స్పష్టం చేస్తోంది. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక అధికారులు మరియు ప్లాట్‌ఫాం స్థాయి కమిటీలతో కూడిన ‘గ్రీవెన్స్ సెల్’ను ఏర్పాటు చేయనున్నారు.

# మాంసం ప్రియులకు షాక్.. ఏప్రిల్ 1 నుంచి చికెన్ అమ్మకాలు బంద్



తెలంగాణలో మాంసం ప్రియులకు ఇది షాకింగ్ న్యూస్. రాష్ట్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ తగ్గించి తమను నష్టాలకు గురిచేస్తున్నాయని ఆరోపిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలని తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో నిన్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పౌల్ట్రీ కంపెనీలు తమకు రావాల్సిన మార్జిన్‌ను ఏకపక్షంగా తగ్గించి దౌర్జన్యానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల వ్యాపారం చేయడం కష్టంగా మారిందన్నారు. తగ్గించిన మార్జిన్‌ను తిరిగి సవరించి, తమకు న్యాయం చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ బంద్‌లో రాష్ట్రంలోని అన్ని చికెన్ సెంటర్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ సమావేశంలో చికెన్ సెంటర్ల నిర్వాహకులు సభాపతి, కాజా తదితరులు పాల్గొన్నారు.

# యుగానికి ఒక్కడు



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి నిమిషం మొజ్తాబా గురించి అప్‌డేట్స్ ఇస్తుండడం, ఆయన మరణించారని లేదా తీవ్రంగా గాయపడ్డారని ప్రచారం చేయడం వెనుక అసలు ఉద్దేశం, ఆ అదృశ్య నాయకత్వాన్ని బయటకు లాగడమే. కానీ మొజ్తాబా మాత్రం ‘నిశ్శబ్దం’నే ఆయుధంగా మార్చుకుని యుద్ధాన్ని నడిపిస్తున్నారు.

**ఒకే ఒక్కడు.. అదృశ్య వ్యూహకర్త :** మొజ్తాబా ఖమేనీ కేవలం ఒక వారసుడు మాత్రమే కాదు, ఆయన ఒక యుద్ధ యంత్రం. ఇరాన్ అత్యంత శక్తివంతమైన సైనిక విభాగం ‘ఐఆర్జీసీ’, ‘కుద్స్ ఫోర్స్’ మీద ఆయనకు ఉన్న పట్టు సామాన్యమైంది కాదు. తండ్రి నీడలో ఉంటూనే, గత రెండు దశాబ్దాలుగా ఇరాన్ రక్షణ వ్యవస్థను ఆయన తన గుప్పిట్లోకి తీసుకున్నారు. ఆయన కంటికి కనిపించరు, కానీ ఆయన ఆలోచనలు మాత్రం యుద్ధ క్షేత్రంలో తూటాల్లా దూసుకుపోతుంటాయి. డ్రోన్ టెక్నాలజీని ఇరాన్ ఇంతలా అభివృద్ధి చేసిందంటే, దాని వెనుక మొజ్తాబా ప్రోత్సాహం ఎంతో ఉంది. సాంప్రదాయ యుద్ధాల కంటే “అసిమ్మెట్రిక్ వార్‌ఫేర్“ (అసమాన యుద్ధతంత్రం)లో ఆయన దిట్ట. అంటే, శత్రువు దగ్గర భారీ విమానాలు ఉంటే, వాటిని కూల్చడానికి వేల సంఖ్యలో చిన్న డ్రోన్లను సిద్ధం చేయడం ఆయన శైలి.

**అమెరికాను వణికిస్తున్న ‘షాడో‘ లీడర్ :** అమెరికా వంటి అగ్రరాజ్యానికి మొజ్తాబా ఒక అపరిష్కృత ప్రశ్న. పెంటగాన్ దగ్గర ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన శాటిలైట్లు ఉన్నాయి, కానీ మొజ్తాబా కదలికలను అవి పసిగట్టలేకపోతున్నాయి. ఆయన ఎక్కడి నుంచి ఆజ్ఞలు జారీ చేస్తున్నారో, ఏ బంకర్‌లో ఉండి మ్యాప్‌లు గీస్తున్నారో సీఐఏకి కూడా అందని విషయం. ఈ అనిశ్చితే అమెరికాను భయపెడుతోంది. “శత్రువు కనిపిస్తే కొట్టవచ్చు, కానీ నీడలా వెంటాడుతుంటే ఏం చేయాలి?” అన్నదే వాషింగ్టన్ భయం. ట్రంప్ తన ప్రసంగాల్లో మొజ్తాబా పేరును పదే పదే ప్రస్తావించడం వెనుక ఉన్నది కోపం కాదు, ఒక రకమైన అసహనం. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం సుప్రీం లీడర్ స్థానానికి మొజ్తాబా అత్యంత బలమైన అభ్యర్థి అని తెలిసినా, ఆయనను దెబ్బతీయడానికి అమెరికాకు ఒక్క క్లూ కూడా లభించలేదు.

**గల్ఫ్ దేశాల గుండెల్లో నిద్ర :** కేవలం అమెరికానే కాదు, గల్ఫ్ దేశాలన్నీ మొజ్తాబా వ్యూహాలకు వణికిపోతున్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల చమురు క్షేత్రాల మీద ఎప్పుడు ఎక్కడి నుంచి దాడులు జరుగుతాయో తెలియని పరిస్థితి. మొజ్తాబా ఒక ‘నెట్‌వర్క్‘ను సృష్టించారు. యెమెన్ నుంచి హౌతీలు, లెబనాన్ నుంచి హెజ్బొల్లా, ఇరాక్ నుంచి వివిధ గ్రూపులు.. వీరంతా మొజ్తాబా ఇచ్చే ఒక్క సిగ్నల్ కోసం ఎదురుచూస్తుంటారు. ఈ మిత్ర బలగాల ద్వారా ఆయన ఒక రక్షణ కవచాన్ని నిర్మించుకున్నారు. దీనివల్ల ఇరాన్ మీద దాడి చేయాలంటే శత్రుదేశాలు వంద సార్లు ఆలోచించాల్సి వస్తోంది. గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన చమురు ఎగుమతులను ఎప్పుడైనా స్తంభింపజేయగల శక్తి ఆయన సొంతం.

**ప్రజల నమ్మకం.. సిద్ధాంతమే ప్రాణం :** ఇరాన్ ప్రజలు మొజ్తాబాను ఎందుకు నమ్ముతున్నారు? దీనికి సమాధానం ఆయన వ్యక్తిత్వంలోనే ఉంది. ఆయన ఆడంబరాలకు దూరం, మీడియా ముందుకు రారు, అనవసరమైన ప్రసంగాలు చేయరు. కేవలం పని మీద మాత్రమే దృష్టి పెడతారు. ఇరాన్ యువత ఆయనను ఒక ‘మిస్టిక్ హీరో‘లా చూస్తారు. పాశ్చాత్య దేశాల ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా, మొజ్తాబా నాయకత్వంలో దేశం ఆత్మగౌరవంతో తల ఎత్తుకుని నిలబడిందని వారు భావిస్తారు. “మా నాయకుడు కనిపించకపోవచ్చు, కానీ ఆయన కన్ను ఎప్పుడూ దేశం మీద ఉంటుంది“ అనేది ఇరాన్ సామాన్యుడి నమ్మకం. ఈ నమ్మకమే మొజ్తాబాకు అసలైన బలం.

**కనిపించని యుద్ధం - అంతం లేని పోరాటం :** ప్రస్తుతం సాగుతున్న యుద్ధం కేవలం క్షిపణులది కాదు, ఇది మేధస్సుల మధ్య జరుగుతున్న పోరాటం. ఒకవైపు ట్రంప్ తన సోషల్ మీడియా, మీడియా పవర్‌తో మొజ్తాబాను ఒత్తిడిలోకి నెట్టాలని చూస్తుంటే, మరోవైపు మొజ్తాబా తన ‘సీక్రెట్ ఆపరేషన్స్‘ ద్వారా శత్రువును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఆయన ఆరోగ్యం గురించి వస్తున్న వార్తలు నిజమా కాదా అన్నది పక్కన పెడితే, ఆయన సృష్టించిన వ్యవస్థ మాత్రం అద్భుతంగా పనిచేస్తోంది. ఆయన గైర్హాజరీలో కూడా ఇరాన్ సైన్యం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పోరాడుతుండడమే మొజ్తాబా నాయకత్వ పటిమకు నిదర్శనం.

చివరగా చెప్పాలంటే, మొజ్తాబా ఖమేనీ ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక వ్యూహం. ఒక అదృశ్య నాయకుడు యుద్ధాన్ని ఎలా నడిపించాలో, శత్రువును ఎలా గందరగోళానికి గురిచేయాలో ప్రపంచానికి చూపిస్తున్నారు. అమెరికాకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఈ ‘షాడో వారియర్‘ ప్రస్థానం ఆధునిక యుద్ధ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం. యుద్ధం ముగిసినా, కొనసాగినా మొజ్తాబా పేరు మాత్రం పశ్చిమాసియా రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# ఖర్గ్ ద్వీపం, చమురు బావులను పేల్చివేస్తాం

## ఇరాన్‌కు ట్రంప్ మాస్ వార్నింగ్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. అమెరికా-ఇరాన్ మధ్య త్వరగా ఒప్పందం కుదరకపోయినా, లేదా వ్యూహాత్మకమైన ‘హర్మూజ్ జలసంధి‘ని ఇరాన్ వెంటనే తెరవకపోయినా, ఆ దేశంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను, చమురు బావులను, ప్రధాన ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ ద్వీపాన్ని పూర్తిగా పేల్చివేసి నామరూపాలు లేకుండా చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తన సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్ సోషల్‘ ద్వారా ఈ అల్టిమేటం ఇచ్చారు.

**ఒప్పందం కోసం చర్చలు - ట్రంప్ షరతులు**

ఇరాన్‌లో సైనిక కార్యకలాపాలను ముగించడానికి ఒక కొత్త, హేతుబద్ధమైన ప్రభుత్వంతో అమెరికా చర్చలు జరుపుతోందని ట్రంప్ వెల్లడించారు. ఈ విషయంలో కొంత పురోగతి ఉన్నప్పటికీ, ఒకవేళ ఒప్పందం కుదరకపోతే మాత్రం ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని స్పష్టం చేశారు. “ఇప్పటివరకు మేము తాకని ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, చమురు బావులు, ఖర్గ్ ద్వీపం, అవసరమైతే డీశాలినేషన్ ప్లాంట్లను (నీటి శుద్ధి కేంద్రాలు) పేల్చివేయడం ద్వారా మా ఇరాన్‌ను ముట్టడిస్తామని ట్రంప్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గత 47 ఏళ్లలో ఇరాన్ పాలకులు చంపిన అమెరికా సైనికుల రక్తానికి ఇది ప్రతీకారం అని ఆయన వ్యాఖ్యానించారు.

**ఖర్గ్ ద్వీపంపైనే ట్రంప్ కన్ను**

ఇరాన్ చమురు ఎగుమతుల్లో 90 శాతం వాటా కలిగిన ఖర్గ్ ద్వీపంపై ట్రంప్ మొదటి నుండి దృష్టి సారించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కూడా “ఇరాన్ చమురును స్వాధీనం చేసుకోవడమే నాకు ఇష్టమైన పని“ అని ఆయన బహిరంగంగానే చెప్పారు. మధ్యప్రాచ్య యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన తరుణంలో, అవసరమైతే ఈ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటామని, దీనివల్ల అమెరికా దళాలు అక్కడ కొంతకాలం ఉండాల్సి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**యుద్ధం - మధ్యవర్తిత్వంపై ఇరాన్ స్పందన**

మరోవైపు, అమెరికాతో నేరుగా చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అయితే, పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా ప్రతిపాదించిన 15 అంశాల ప్రణాళికకు ఇరాన్ స్పందించినట్లు సమాచారం. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. “అమెరికా దౌత్యం నిరంతరం మారుతూ ఉంటుంది, మా వైఖరి స్పష్టంగా ఉంది.

పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న చర్చల్లో మేము పాల్గొనడం లేదు” అని తెలిపింది. ఇదిలా ఉంటే, అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై దాడులను కొనసాగించాయి.

దీనికి ప్రతిచర్యగా ఇరాన్.. కువైట్‌లోని కీలక విద్యుత్, నీటి ప్లాంట్‌పై దాడి చేయడంతో పాటు ఉత్తర ఇజ్రాయెల్‌లోని చమురు శుద్ధి కర్మాగారాన్ని కూడా దెబ్బతీసింది.

# విద్వేష ప్రసంగాలపై ఉక్కుపాదం

## అసెంబ్లీలో ‘హేట్ స్పీచ్‘ బిల్లు

## సెలెక్ట్ కమిటీకి సిఫార్సు



తెలంగాణ శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టిన ‘తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు - 2026‘ తీవ్ర దుమారం రేపింది. సమాజంలో విద్వేషాలను అరికట్టడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతుండగా, ఇది పౌర స్వేచ్ఛను హరించే నల్ల చట్టమని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఉభయ పక్షాల మధ్య సుదీర్ఘ చర్చ అనంతరం స్పీకర్ ఈ బిల్లును పీఏసీ (సెలెక్ట్ కమిటీ) పరిశీలనకు పంపారు.

**బిల్లు నేపథ్యం - ప్రధాన ఉద్దేశ్యం**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మద్దతు తెలిపారు. మతం, కులం, జాతి, లింగం లేదా భాషా పరంగా సామాజిక వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలను, ముఖ్యంగా సోషల్ మీడియాలో సాగే విద్వేషపూరిత పోస్టులను నియంత్రించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను ఎలక్ట్రానిక్ సందేశాల ద్వారా వ్యాప్తి చేసినా ఈ చట్టం వర్తిస్తుంది.

**కఠిన శిక్షలు - నాన్ బెయిలబుల్ కేసులు**


ప్రతిపాదిత హేట్ స్పీచ్ బిల్లులో విద్వేషపూరిత ప్రసంగాలు లేదా పోస్టులకు పాల్పడే వారిపై అత్యంత కఠినమైన శిక్షలను పొందుపరిచారు. ఈ చట్టం కింద నేరం మొదటిసారి రుజువైతే 7 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధిస్తారు. అదే వ్యక్తి రెండోసారి కూడా ఇదే తరహా నేరానికి పాల్పడితే శిక్షా కాలాన్ని 10 ఏళ్లకు పెంచడంతో పాటు రూ. 1,00,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ చట్టం కింద నమోదయ్యే కేసులను నాన్-బెయిలబుల్ నేరాలుగా పరిగణిస్తారు. అంతేకాకుండా, సోషల్ మీడియా వేదికలపై ఉండే విద్వేషపూరిత కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని సంబంధిత సర్వీస్ ప్రొవైడర్లను ఆదేశించే విచక్షణాధికారాలను కూడా ఈ బిల్లు ద్వారా అధికారులకు కట్టబెట్టారు.

**ప్రజాస్వామ్య గొంతుకను నొక్కే ప్రయత్నం: కేటీఆర్ ధ్వజం**

ఈ బిల్లును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది పౌర స్వేచ్ఛను హరించే ‘క్రూరమైన ఆయుధం‘ అని అభివర్ణించారు. “ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్షాలు, జర్నలిస్టుల నోళ్లు మూయించేందుకే ఈ నిరంకుశ చట్టాన్ని తెచ్చారు. ‘సామాజిక సమగ్రతను దెబ్బతీయడం‘ వంటి అస్పష్టమైన పదాలను ఉపయోగించి ఎవరినైనా జైలుకు పంపే ప్రమాదం ఉంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు విరుద్ధం“ అని కేటీఆర్ విమర్శించారు.

**నిరంకుశ చట్టం: ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు**

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ బిల్లుపై మండిపడ్డారు. సోషల్ మీడియాలో సామాన్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, చారిత్రక అంశాలపై విమర్శలు చేసినా హేట్ స్పీచ్ నెపంతో అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. పోలీసులకు అపరిమిత అధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య విలువలకే ముప్పు అని, ఇలాంటి నిరంకుశ చట్టాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.






# ఉజ్జయినీ మహా కాళేశ్వరుని భస్మాభిషేకానంతర దర్శనం...

నవ్వుల్ని పూయిస్తవు...
శివా...కన్నీళ్ళు కురిపిస్తవు...
బంధాలు తెంపేస్తవు....
వాటి జ్ఞాపకాలు మిగిలిస్తవు...
ఏదైనా నీకే చెల్లు శంకరయ్యా...
మాతోటి ఆటలాడదవేల ఈశ్వరయ్యా...!!నవ్వుల్ని!!

ఏ కష్టమొచ్చినా తట్టుకోలేని వారము....
ఏ ఆపదొచ్చినా ఎదుర్కొనలేనీ వారము...
ఎందుకు సృష్టిస్తావో బంధుజనులని...
ఎందుకు విడదీస్తావో బంధాలని..
రాగ బంధాల నడుమ నలిగి పోతుంటిమి...
అనుబంధాలు దూరమైనపుడు శివా...
కుమిలిపోతుంటిమి...!! నవ్వుల్ని!!

అతీతులము కామయ్యా బంధాలకీ....
బాధితులమే శివా...రాగ ద్వేషాలకి....
ఆత్మస్థైర్యాన్ని ఇస్తే గానీ బయటపడలేము...
మనోధైర్యాన్ని ఇస్తేనే బ్రతక గలము....
కన్నీటి కనులతో వేడుకొనుచుంటిమి...
శివా...కరుణ చూపెదవని అర్థించు చుంటిమి...!!నవ్వుల్ని!!

పాహిమాం...పాహిమాం...పరమేశ్వరా
పాహిమాం...రక్షమాం...రక్షమాం...సర్వేశ్వరా రక్షమాం...

పచ్చిపులుసు సూర్యనారాయణ
సాహితీప్రియ గుంటూరు 8985481357

## చీరాలలో 'పీ4' ప్రభంజనం.. 5,842 కుటుంబాల దత్తత పూర్తి



చీరాల, మార్చి 30 (నాదేశం) : పీ4 కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. వేల సంఖ్యలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ.. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సారథ్యంలో జరిగిన ఈ విజయోత్సవ సభలో మార్గదర్శకులను ఘనంగా సన్మానించారు. చీరాల పట్టణంలో పీ4 కార్యక్రమం ద్వారా 9,864 బంగారు కుటుంబాలను గుర్తించి, వారిలో 5,842 కుటుంబాలకు ఇప్పటికే దత్తత ద్వారా సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన 680 మంది మార్గదర్శకులను ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా సర్టిఫికెట్లను అందజేశారు. సమాజంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల నుండి వచ్చిన స్పందన చూస్తుంటే.. త్వరలోనే చీరాల పేదరిక రహిత పట్టణంగా మారుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మాలకొండయ్య కృషితో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతుందని స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం - రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల గృహప్రవేశాలు



ముమ్మిడివరం, మార్చి 30(నాదేశం) :ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేదల సొంతింటి కలను నిజం చేస్తూ రికార్డు స్థాయిలో గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కాలనీలలో నిర్మించిన 1.5 లక్షల గృహాలు, మరో లక్ష టిడ్కో గృహాలు కలిపి మొత్తం 2.5 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ముమ్మిడివరం నియోజకవర్గం పల్లిపాలెం గ్రామంలో నిర్మించిన గృహాలను శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ.. పేదలకు నివాసం కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గృహ నిర్మాణాలు పూర్తి చేసిందన్నారు. వేలాది కుటుంబాల ఆత్మగౌరవాన్ని ఈ పథకం నిలబెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రావులపాలెం పంచాయతీకి ISO సర్టిఫికేషన్



రావులపాలెం, మార్చి 30(నాదేశం) :ప్రతిష్టాత్మకమైన ISO గుర్తింపు సాధించిన రావులపాలెం గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఘనంగా అభినందించారు. సోమవారం రావులపాలెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డిలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రత, పారదర్శక పాలన మరియు మౌలిక సదుపాయాల కల్పనలో ఉన్నత ప్రమాణాలు పాటించడం వల్లే ఈ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని అన్నారు. రావులపాలెం పంచాయతీ సాధించిన ఈ విజయం జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిందితులకు ఆరు నెలలు జైలు




చీరాల, మార్చి 30 (నాదేశం) :చీరాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులకు కోర్టు జైలు శిక్ష విధించింది. సాక్ష్యాధారాలతో సహా నిందితులను బోనులో నిలబెట్టిన పోలీసుల పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో రాత్రి సమయాల్లో కరెంటు వైర్లు, మోటార్లు దొంగిలిస్తున్న ముఠాకు కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. జాంద్రపేట, సాల్మన్ సెంటర్ పరిసరాల్లో గతంలో జరిగిన దొంగతనాలపై చీరాల వన్ టౌన్ పోలీసులు క్రైమ్ నంబర్ 222/2025 మరియు 223/2025 కింద కేసులు నమోదు చేసి, లోతైన దర్యాప్తు అనంతరం నలుగురు నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి కాత్యాయిని సాక్ష్యాధారాలను పరిశీలించి నలుగురు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష ఐదు వందల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని వన్ టౌన్ సిఐ సుబ్బారావు హెచ్చరించారు.

# ఏపీలో పూర్తిగా అంతమైన నక్సలిజం

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలిజం పూర్తిగా అంతమైందని, రాష్ట్రం ఇప్పుడు "నక్సల్స్ ఫ్రీ" జోన్‌గా మారిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించిన కీలక వివరాలను వెల్లడించారు. మార్చి 31వ తేదీలోగా నక్సల్స్ అందరూ లొంగిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియకముందే, ఏఓబీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెల్లూరు నారాయణరావుతో సహా తొమ్మిది మంది కీలక సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరంతా తమ ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించి, సాధారణ పౌరులుగా జీవించేందుకు ముందుకు రావడం విశేషం.

**36 ఏళ్ల పోరాటానికి స్వస్తి.. భారీ రివార్డుల ప్రకటన**

లొంగిపోయిన వారిలో 36 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్న నారాయణరావు ముఖ్యుడు. ఆయనపై ప్రభుత్వం గతంలో రూ. 25 లక్షల రివార్డు ప్రకటించింది. నారాయణరావుతో పాటు కర్తం లచ్చుపై 5 లక్షల రివార్డ్ ఉండగా, పోడియం రాజే, ముచ్చిక మాస,



మడవి జోగి, కర్తం ఆడమేల తలా నాలుగేసి లక్షల రివార్డులు ఉన్నాయి. లొంగిపోయిన నక్సలైట్లకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డు మొత్తాలను అందజేయడంతో పాటు, తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ. 20,000 నగదును డీజీపీ అందజేశారు. ప్రభుత్వం కల్పించే పునరావాస సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

**కుట్రలు భగ్నం.. సురక్షితంగా ఆంధ్రప్రదేశ్**

ఇటీవల కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో అజ్ఞాత మావోయిస్టు దళాలు హింసకు పాల్పడేందుకు పన్నిన కుట్రలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా భగ్నం చేశారని డీజీపీ వివరించారు. ఈ క్రమంలో 50 మంది దళ సభ్యులను అరెస్టు చేయడమే కాకుండా, ఎదురుకాల్పుల్లో 18 మంది నక్సల్స్ మరణించారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నక్సల్స్ కదలికలు లేవని, ఇతర రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా ఆంధ్రప్రదేశ్ మాత్రం ఇప్పుడు పూర్తి సురక్షితమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం హెచ్చరికలు, పోలీసుల వ్యూహాత్మక చర్యల వల్లే ఈ అద్భుత ఫలితం సాధ్యమైందని హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# బంగారం ధరల పతనం

## గోల్డ్ సేఫ్ ఇన్వెస్ట్మెంట్ కాదా?

సాధారణంగా యుద్ధం లేదా అంతర్జాతీయ ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు ఇన్వెస్టర్లందరూ బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. కానీ, ప్రస్తుత అమెరికా-ఇరాన్ యుద్ధంలో సీన్ రివర్స్ అయ్యింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి బంగారం ధరలు సుమారు 13% మేర పతనమవ్వడం మార్కెట్ నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇతర రిస్క్ అసెట్స్ అయిన ఎస్ అండ్ పీ 500 (7%), నాస్డాక్ (8%) కంటే బంగారం ధరలే ఎక్కువగా తగ్గడం గమనార్హం.

**బంగారం పతనానికి ప్రధాన కారణాలు**

**యుద్ధానికి ముందే మితిమీరిన ధరలు**

యుద్ధం మొదలవ్వడానికి ముందే బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. జనవరిలో ఒకానొక దశలో గోల్డ్ ధర రికార్డు స్థాయిలో ఔన్సుకు 5,600 డాలర్ల వద్దకు చేరింది. ఏడాది కాలంలోనే 50% పెరగడంతో, ఇప్పుడు యుద్ధం సాకుతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ధర 4,490 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరుగుదల**

బంగారం పతనానికి ప్రధాన శత్రువు అమెరికా ట్రెజరీ బాండ్ల ఈల్డ్స్ పెరగడం. ప్రస్తుతం అమెరికా 10 ఏళ్ల బాండ్ ఈల్డ్స్ 4.45%కు చేరాయి. బంగారంపై ఎలాంటి వడ్డీ రాదు, కానీ బాండ్లపై నిశ్చితమైన ఆదాయం వస్తుంది. యుద్ధం వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న అంచనాలతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఇప్పుడప్పుడే తగ్గించదని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అందుకే బంగారం కంటే బాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

**బలపడుతున్న డాలర్ - మారుతున్న ప్రాధాన్యతలు**

సంక్షోభ సమయాల్లో ఇన్వెస్టర్లు కేవలం బంగారం వైపు మాత్రమే చూడటం లేదు. అమెరికా డాలర్ బలంగా ఉండటం, అధిక వడ్డీ ఇచ్చే డెట్ ఇన్స్ట్రుమెంట్స్ అందుబాటులో ఉండటంతో పెట్టుబడులు అటువైపు మళ్లుతున్నాయి. దీంతో పసిడికి డిమాండ్ తగ్గింది. ప్రస్తుతానికి బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ, దీర్ఘకాలికంగా బంగారం ఎప్పుడూ నమ్మకమైన



పెట్టుబడేనని డ్యూక్ యూనివర్సిటీకి చెందిన క్యాంప్‌బెల్ హార్వే వంటి విశ్లేషకులు చెబుతున్నారు. గత ఐదేళ్లలో బంగారం 160% లాభాలను ఇచ్చిందని, ప్రస్తుత పతనం కేవలం తాత్కాలిక సవరణ మాత్రమేనని వారు అభిప్రాయపడుతున్నారు.

# విశాఖలో ఘోరం

విశాఖ సాగర తీరాన మానవత్వం సిగ్గుతో తలదించుకునే ఘోరం వెలుగుచూసింది. వివాహేతర సంబంధం, ఆర్థిక గొడవలు పచ్చని సంసారంలో చిచ్చుపెట్టడమే కాకుండా, ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. ఢిల్లీ శ్రద్ధా వాకర్ హత్యను తలపిస్తూ, ప్రియురాలిని అతిక్రూరంగా చంపి, మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిన నేవీ అధికారి ఉదంతం నగర ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. నేవీలో పనిచేస్తున్న ఒక ఉన్నత స్థాయి ఉద్యోగి, తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తోందని ప్రియురాలిని అతి క్రూరంగా హత్య చేసిన ఘటన విశాఖపట్నంలో కలకలం రేపింది. ఐఎన్ఎస్ దేగాలో పనిచేస్తున్న చింతాడ రవీంద్ర 30, తన ప్రియురాలు పొలిపల్లి మౌనిక 31ని హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా కోసి ఫ్రిజ్‌లో దాచాడు.

**హత్యకు కారణమిదే**

రవీంద్ర, మౌనికలకు 2021లో 'మింగిల్' అనే డేటింగ్ యాప్ ద్వారా పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. అయితే, 2024లో రవీంద్ర వేరే మహిళను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి వీరిద్దరి మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. తనతో ఉన్న సంబంధాన్ని రవీంద్ర భార్యకు చెబుతానని మౌనిక బెదిరించడం, అలాగే గతంలో రవీంద్ర వద్ద తీసుకున్న రూ. 3.5 లక్షల విషయంలో గొడవలు జరగడం ఈ దారుణానికి కారణమని తెలుస్తోంది.

**పక్కా ప్లాన్‌తో ఘాతుకం**

రవీంద్ర భార్య విజయనగరంలోని తన పుట్టింటికి వెళ్లిన సమయం చూసి, ఆదివారం మౌనికను ఇంటికి పిలిపించాడు. అక్కడ ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో, రవీంద్ర ఆమెను గొంతు నులిమి చంపేశాడు. అనంతరం ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ చేసి తెప్పించుకున్న కత్తితో మృతదేహాన్ని ముక్కలుగా నరికాడు. మృతదేహం మొండెం భాగాన్ని ఫ్రిజ్‌లో దాచి, కాళ్లు, నడుము భాగాన్ని ఒక ట్రాలీ బ్యాగులో ప్యాక్ చేశాడు. తల, చేతులను వేరే ప్రాంతానికి తీసుకెళ్లి దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**పోలీసుల ముందు లొంగుబాటు**

హత్య అనంతరం రవీంద్ర నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా, ఫ్రిజ్‌లో ఇంట్లో చెల్లాచెదురుగా ఉన్న శరీర భాగాలు చూసి విస్తుపోయారు. మౌనిక తల ఇంకా లభ్యం కాలేదని, దాని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# స్టాక్ మార్కెట్ విలవిల

భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం రక్తసిక్తమయ్యాయి. పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య యుద్ధం ముదురుతుండటంతో ఇన్వెస్టర్లు బెంబేలెత్తిపోతున్నారు. గడిచిన రెండు సెషన్లలో భారత మార్కెట్లు కోలుకోలేని దెబ్బతిన్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అంతర్జాతీయ చమురు ధరల పెరుగుదల మరియు విదేశీ పెట్టుబడిదారుల ఉపసంహరణ వెరసి దలాల్ స్ట్రీట్‌ను కుదిపేశాయి. అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ 1,600 పాయింట్లకు పైగా పతనమై 72,000 మార్కు దిగువకు చేరగా, నిఫ్టీ 2.1% 460 పాయింట్లు నష్టపోయి 22,350 వద్ద స్థిరపడింది. 2020 కరోనా కాలం తర్వాత మార్కెట్లు ఎదుర్కొన్న అత్యంత దారుణమైన మార్చి నెల ఇదే కావడం గమనార్హం. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం రెండు రోజుల్లో ₹431 లక్షల కోట్ల నుండి ₹413 లక్షల కోట్లకు పడిపోయింది. అంటే ఇన్వెస్టర్లు సుమారు ₹18.2 లక్షల కోట్లు నష్టపోయారు.

**మార్కెట్లు కుప్పకూలడానికి ప్రధాన కారణాలు**

**ఇరాన్ చమురుపై ట్రంప్ కన్ను**

యుద్ధం రెండో నెలలోకి ప్రవేశించిన వేళ, ఇరాన్ ప్రధాన చమురు ఎగుమతి కేంద్రమైన 'ఖార్గ్ ఐలాండ్'ను స్వాధీనం చేసుకుంటామని



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లను కుదిపేశాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 3% పెరిగి 116 డాలర్లకు చేరింది. చమురు ధరలు పెరిగితే భారత్ లాంటి దేశాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళన ఇన్వెస్టర్లలో పెరిగింది.

**విదేశీ పెట్టుబడిదారుల పలాయనం**

మార్చి నెలలో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుండి ఏకంగా రూ. 1.14 లక్షల కోట్లను ఉపసంహరించుకున్నారు. ఇది ఒక నెలలో జరిగిన అత్యంత భారీ విక్రయం. రూపాయి పతనం, పెరుగుతున్న చమురు ధరల నేపథ్యంలో వారు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

**ప్రపంచ మార్కెట్ల బలహీనత**

కేవలం భారత్ మాత్రమే కాదు, ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లోనే ఉన్నాయి. జపాన్ నిక్కీ 4.65%, దక్షిణ కొరియా కోస్పీ 3.51% మేర పతనమయ్యాయి. దీనికి తోడు సోమవారం నిఫ్టీ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ ఉండటం కూడా ఒత్తిడిని పెంచింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు అత్యధికంగా 4.5% నష్టపోయాయి. ఎస్‌బీఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు 3.5% పైగా పతనమయ్యాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా 2.5% మేర క్షీణించాయి.

**రూపాయి రికార్డు పతనం**

స్టాక్ మార్కెట్లతో పాటు కరెన్సీ మార్కెట్లోనూ రూపాయి కోలుకోలేని దెబ్బతిన్నది. 2025 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు రూపాయి విలువ 9.9% క్షీణించింది. గడిచిన 14 ఏళ్లలో భారత కరెన్సీకి ఇదే అత్యంత గడ్డు కాలం.

## ఇంజనీరింగ్ కాలేజీ బస్సును ఢీకొన్న కారు




చిలకలూరిపేట, మార్చి 30(నాదేశం) : పసుమర్తి సమీపంలో సోమవారం ఉదయం నూతన జాతీయ రహదారిపై వెళ్తున్న ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల బస్సును ఓ ఇన్నోవా వాహనం అతివేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు కొంతమేర దెబ్బతిన్నప్పటికీ, విద్యార్థులందరూ ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు విద్యార్థులతో ఇంకొల్లు నుండి నరసరావుపేట వైపు వెళ్తోంది. పసుమర్తి సమీపంలో వెనుక నుండి వేగంగా వచ్చిన ఒక ఇన్నోవా వాహనం అదుపుతప్పి బస్సును బలంగా ఢీకొంది. ప్రమాద సమయంలో బస్సులో ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బుద్ధవరంలో వాగులు ఆక్రమణలపై గ్రామస్థుల ఆగ్రహం



గన్నవరం, మార్చి 30 (నాదేశం) : బుద్ధవరంలో గ్రామకంఠం భూమితో పాటు వాగులు, వంకల ఆక్రమణలపై గ్రామస్థులు తిరుగుబాటు చేశారు. అక్రమ కట్టడాలను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం గ్రామం లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. గ్రామకంఠం భూమిలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలే ఈ వివాదానికి కారణమయ్యాయి. స్థానికం గా ఉన్న వాగులు, వంకలను పూడ్చి కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి వనరులను కబ్జా చేయడం వల్ల భవిష్యత్తులో ముంపు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గ్రామస్థులకు, నిర్మాణదారులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రభుత్వ భూములను, నీటి వనరులను పూడ్చి నిర్మాణాలు చేపడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రగతి పథంలో
నాదేశం
ప్రతి పదం - ప్రజా పక్షం
మంగళవారం 31 మార్చి 2026
www.naadesam.com

## సూర్యవంశీ వీరబాదుడు... సీఎస్కేపై

# రాజస్థాన్ రాయల్స్ ఘనవిజయం




- **చెన్నై సూపర్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విక్టరీ**
- **కేవలం 17 బంతుల్లో 52 పరుగులతో చెలరేగిన యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ**
- **సూర్యవంశీ మెరుపులతో 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన రాజస్థాన్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (52; 17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో, చెన్నై సూపర్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం 12.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సూర్యవంశీ ఆడిన తీరు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

ఛేజింగ్ లో రాజస్థాన్‌కు, చెన్నై బౌలర్లను ఎదుర్కోవడం పెద్ద కష్టంగా అనిపించలేదు. ముఖ్యంగా ఓపెనర్‌గా వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే బాదుడు మొదలుపెట్టాడు. క్రీజులోకి వచ్చిన కాసేపటికే బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 17 బంతుల్లోనే 305.88 స్ట్రైక్ రేట్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసి చెన్నై శిబిరాన్ని నిరాశకు గురిచేశాడు. పవర్‌ప్లే ముగిసేసరికి రాజస్థాన్ స్కోరు 74 పరుగులకు చేరిందంటే వైభవ్ విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. తొలి వికెట్‌కు యశస్వి జైస్వాల్‌తో కలిసి కేవలం 38 బంతుల్లోనే 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశాడు. సూర్యవంశీ ఔటైన తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ (18; 9 బంతుల్లో) కూడా వేగంగా ఆడాడు. మరో ఎండ్‌లో యశస్వి జైస్వాల్ (38 నాటౌట్; 36 బంతుల్లో) నిలకడగా ఆడి, కెప్టెన్ రియాన్ పరాగ్ (14 నాటౌట్)తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు.

అంతకుముందు, రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. రాజస్థాన్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శనతో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు చేతులెత్తేశారు. నిర్ణీత 20 ఓవర్లు కూడా ఆడకుండా 19.4 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది.

సంజూ శాంసన్ (6), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (6) సహా టాపార్డర్ పూర్తిగా విఫలమైంది. ఒక దశలో 57 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో జేమీ ఓవర్టన్ (43; 36 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒంటరి పోరాటం చేయడంతో చెన్నై ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, నండ్రే బర్గర్, రవీంద్ర జడేజా తలో రెండు వికెట్లు పడగొట్టి చెన్నై పతనాన్ని శాసించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాజస్థాన్ ఈ సీజన్‌లో తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది.



## జేజమ్మగా

# శ్రీలీల?

**2009లో 'అరుంధతి'గా బాక్సాఫీస్ వద్ద అనుష్క చేసిన హంగామా అందరికీ తెలిసిందే. అనుష్కను నేటికీ అంతా జేజమ్మ అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆమె ఇమేజ్‌పై ఆ పాత్ర ప్రభావం అలాంటిది. సినిమా వచ్చి 17 ఏండ్లయినా గద్వాల్ రాణిగా అనుష్క కనపరచిన రాజసం ఎవరూ మరిచిపోలేదు. అలాంటి ఈ సినిమాను బాలీవుడ్‌లో పునర్నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. టాలీవుడ్ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించనున్న ఈ చిత్రంలో 'అరుంధతి'గా శ్రీలీల నటించనున్నట్టు సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. తమిళ దర్శకుడు మోహన్‌రాజాను దర్శకుడిగా పరిశీలిస్తున్నారట. ఇదిలావుంటే.. అసలు జేజమ్మ పాత్రకు శ్రీలీల న్యాయం చేయగలదా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో ఉత్పన్నమవుతున్నాయి. రీమేక్ చేసే బదులు, సీక్వెల్ చేస్తే బావుంటుందని మరికొందరు నెటిజన్స్ సలహాలు కూడా ఇస్తున్నారు. అసలు ఈ వార్తలో నిజం ఎంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.**

## వృషకర్మ కోసం

# నాగచైతన్య మాస్ మేకోవర్.?




అక్కినేని నాగచైతన్య తన కెరీర్‌లో ఎన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రం 'వృషకర్మ' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. 'విరూపాక్ష' వంటి సంచలన విజయాన్ని అందించిన దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ మిథికల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో చైతన్య ఒక సాహసోపేతమైన నిధి వేటగాడి పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన చేస్తున్న శారీరక మార్పులు ప్రస్తుతం పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు, స్టంట్ ట్రైనింగ్ మరియు స్విమ్మింగ్ వంటి వ్యాయామాలతో తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్న చైతన్య, రీసెంట్‌గా విడుదలైన ఫోటోల్లో సిక్స్ ప్యాక్ ఆబ్స్‌తో 'బీస్ట్ మోడ్'లో కనిపిస్తూ అభిమానులను ఆశ్చర్యపరిచారు. పురాతన రహస్యాలు, క్షుద్ర శక్తులు మరియు ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో సాగే ఈ భారీ బడ్జెట్ చిత్రంలో ఆయన 'అర్జున్' అనే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. చైతన్య కెరీర్‌లోనే అత్యధిక నిర్మాణ వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా థియేట్రికల్ హక్కులు ఇప్పటికే సుమారు 45 కోట్ల రూపాయలకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు స్పర్ష్ శ్రీవాస్తవ విలన్‌గా మరియు సీనియర్ నటుడు జయరాం కీలక పాత్రలో నటిస్తున్నారు. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా గ్లింప్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ అంచనాలను పెంచేసింది. 'తండేల్' తర్వాత ఈ భారీ ప్రాజెక్టుతో బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద హిట్ కొట్టడమే లక్ష్యంగా చైతన్య పక్కా ప్లానింగ్‌తో ముందుకు సాగుతున్నారు.

## ఎగురుతున్న విమానంలో

# యాక్షన్?



దేశంలో నిర్మితమవుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ కలయికలో రూపొందుతున్న 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్) ఒకటి. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమాపై వినిపిస్తున్న విశేషాలు ఆడియన్స్‌లో అంచనాలను పెంచుతున్నాయి. తాజాగా ఈ సినిమా ఇంటర్వెల్‌కి ముందు వచ్చే యాక్షన్ సీక్వెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎగురుతున్న ఫ్లైట్‌లో ఈ యాక్షన్స్ ఎపిసోడ్‌ని ప్లాన్ చేశారట దర్శకుడు ప్రశాంత్‌నీల్. హాలీవుడ్ రేంజ్‌లో గ్రాండ్ విజువల్స్‌తో
ఈ ఎపిసోడ్ ఉండబోతున్నదని, గ్రీన్‌మ్యాట్‌లో కాకుండా, రియల్‌గా ఎగురుతున్న విమానంలోనే ఈ ఎపిసోడ్‌ని షూట్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. కేవలం ఎలివేషన్ కోసమే కాకుండా, కథలో కీలకమైన మలుపుగా ఈ ఎపిసోడ్ ఉంటుందట. ఎపిసోడ్ ఎండింగ్‌లో బలమైన ట్విస్ట్ కూడా ఉంటుందట. ఇప్పటివరకూ ప్రశాంత్‌నీల్ సినిమాలు బ్లాక్ అండ్ గ్రే టింట్‌తో గంభీరమైన మోడ్‌లో
సాగాయి. ఈ సినిమా మాత్రం దానికి భిన్నంగా కలర్‌ఫుల్ విజువల్స్‌తో ఉంటుందట. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడం కోసమే ఈ మార్పు అని చిత్రబృందం చెబుతున్నది.

మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రంలో రుక్మిణీవసంత్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## ఊహించినట్టుగానే టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న

# సల్మాన్ ఖాన్..



భారతీయ సినీ పరిశ్రమలో పాన్ ఇండియా ట్రెండ్ మరింత బలపడుతున్న తరుణంలో టాలీవుడ్-బాలీవుడ్ కలయికలో మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టబడింది. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి, బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో చేతులు కలపడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించనుండగా, అధికారిక ప్రకటన మార్చి 30న వెలువడింది. ఈ ప్రాజెక్ట్‌పై గత కొంతకాలంగా వినిపిస్తున్న రూమర్లకు తెరదించుతూ స్వయంగా సల్మాన్ ఖాన్ తన సోషల్ మీడియా ద్వారా అనౌన్స్ చేశారు. "దిల్, దిమాగ్, జిగర్ సౌ ఫ్రమ్ దిస్ ఏప్రిల్" అంటూ చేసిన పోస్టు ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇచ్చింది. ఈ ట్యాగ్‌లైన్ చూస్తుంటే సినిమా యాక్షన్, ఎమోషన్ మేళవింపుగా ఉండబోతుందని స్పష్టమవుతోంది.

ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని దిల్ రాజు తన బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. టాలీవుడ్-బాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ మూవీ కోసం ఎక్కడా రాజీపడకుండా హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందించనున్నారు. కో-ప్రొడ్యూసర్లుగా కుల్దీప్ రాథోడ్, రఫీ ఖాజీ వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ముంబైలో భారీ సెట్లు కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాను 2027లో భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ తదితర వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.

ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2007లో 'మున్నా' సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన వంశీ పైడిపల్లి , 'బృందావనం', 'ఎవడు', 'ఊపిరి', 'మహర్షి', 'వారసుడు' వంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం కొద్దిపాటి సినిమాలే చేసినా, భారీ స్టార్లతో పనిచేసి తన మార్క్ చూపించారు. ఇక ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఆ సినిమా పూర్తయ్యాక పూర్తిస్థాయిలో ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టనున్నారు. టాలీవుడ్ మేకింగ్ స్టైల్‌లో సల్మాన్‌ను ఎలా ప్రెజెంట్ చేస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

This newspaper is published by **LELLA SIVA PRASAD** from BLOCK 43, FLAT 114, MALESIYAN TOWNSHIP NORTH PHASE NEAR DMARTKPHB 5TH PHASE , MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072.. Edited by **LELLA SIVA PRASAD** and printed by **SREEBHASHYAM YADUMOHAN** at YADU GRAPGICS GROUND FLOOR, 3-2-798, STO BHAVAN, CHAPPAL BAZAR, KACHIGUDA, HYDERABAD, TELANGANA - 500027. **PRGI Reg.No. TGTEL/26/A0382. Email: sivaprasadlella@gmail.com, 9010210202**